

TGTEL/26/A2394

# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

ప్రతీ క్షణం.. ప్రజల పక్షం

సంపుటి: 02 | సంచిక: 271 | హైదరాబాద్ | మంగళవారం | 10-03-2026 | పేజీలు: 08




## ఒలింపిక్స్ లక్ష్యంగా
# తెలంగాణ

**అంతర్జాతీయ ప్రమాణాలతో స్పోర్ట్స్ వర్సిటీ**
**అందుబాటులోకి ఆధునిక మైదానాలు**
**నగరంలో ఇతర స్టేడియాల అభివృద్ధి**
**క్రీడా శాఖ అధికారులకు సీఎం దిశా నిర్దేశం**
**రాష్ట్ర నుంచి ప్రపంచ స్థాయి క్రీడాకారులే లక్ష్యం**
**చదువుతో పాటు క్రీడ శిక్షణ సమన్వయం**
**సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం**

**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**

తెలంగాణ రాష్ట్రాన్ని క్రీడల రంగంలో ముందంజలో నిలిపేందుకు ప్రభుత్వం సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. భవిష్యత్తులో ఒలింపిక్స్ వంటి అంతర్జాతీయ క్రీడా పోటీల్లో తెలంగాణ క్రీడాకారులు సత్తా చాటేలా ప్రత్యేకంగా శిక్షణా వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. రాష్ట్రంలో అన్ని సౌకర్యాలతో కూడిన ఆధునిక స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. క్రీడాకారులకు అవసరమైన మౌలిక వసతులు, శిక్షణా సదుపాయాలు, ఆధునిక మైదానాలు అందుబాటులో ఉండేలా ప్రణాళికలు రూపొందించాలని క్రీడాశాఖ అధికారులకు ఆదేశించారు.ఈ మేరకు క్రీడాశాఖకు సంబంధించిన ..మిగతా 3లో

## ఆడబిడ్డల కన్నీళ్లు
# మంచిది కాదు

**వెలుగుమట్ల బాధితులకు అండగా ఉంటాం**

**బాధితులకు తక్షణం ఆర్థిక సహాయం చేయాలి**

**ప్రభుత్వ వైఖరి అభ్యంతరకరంగా ఉంది**
**నిర్వాసితులకు ఇండ్లు కట్టించి ఇవ్వాలి**
**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్**
**వెలుగు మట్ల నిర్వాసితులకు కలిసి కవిత నిరసన**

**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**

ఖమ్మం జిల్లాలో ఇటీవల సంచలనం రేపిన వెలుగు మట్ల ఘటనపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. బాధితులకు పూర్తి న్యాయం జరిగేంత వరకు తాము అండగా నిలుస్తామని ఆమె స్పష్టం చేశారు. సోమవారం ఆమె ఖమ్మం జిల్లాలో పర్యటించి ..మిగతా 2లో



## కవిత, కేజ్రీవాల్ కు ఢిల్లీ హైకోర్టు నోటీసులు

**సీబీఐ కేసులో నిందితులను విముక్తి చేసిన రౌస్ అవెన్యూ కోర్టు**
**కోర్టు తీర్పును ఢిల్లీ హైకోర్టులో సవాల్ చేసిన సీబీఐ**
**రివిజన్ పిటిషన్ పై వివరణ ఇవ్వాలంటూ నిందితులకు హైకోర్టు నోటీసులు**

02

## మీరు అసలు మనుషులేనారా.. వీటిని కూడా కల్తీ చేస్తారా..!




**గచ్చిబౌలిలో కల్తీ ఆహార పదార్థాల తయారీ గుట్టు రట్టు**
**గడువు ముగిసిన నూనెలతో మళ్లీ ప్యాకింగ్ చేసి విక్రయం**
**రూ.21 లక్షల విలువైన కల్తీ నూనె, గోధుమ పిండి స్వాధీనం**
**ఇద్దరు నిందితుల అరెస్ట్.. దర్యాప్తు కొనసాగిస్తున్న పోలీసులు**

**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**

రోజురోజుకు ఎక్కడ చూసినా కల్తీ కాని ఆహారం పదార్థం ఉందా అని అనుమానాలు పెరుగుతున్నాయనడంలో అతిశయోక్తి లేదు. ఎందుకంటే.. ..మిగతా 2లో

## రాహుల్ బంధు కింద
# ఢిల్లీకి రూ.1000 కోట్లు

**కేసీఆర్ హయాంలో డిసెంబర్ నెలలో రైతుబంధు పడేదన్న కేటీఆర్**
**ఇప్పుడు కోతల సమయం వచ్చినా రైతుబంధు పడలేదన్న కేటీఆర్**
**రుణమాఫీ చేశానని అనుకుంటున్నానని రేవంత్ రెడ్డి చెప్పడం విడ్డూరమని వ్యాఖ్య**



**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**

'రాహుల్ బంధు' పథకం కింద ప్రతి సంవత్సరం రూ.1000 కోట్లు ఇచ్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పదవిని కాపాడుకుంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. సిరిసిల్లలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, కేసీఆర్ హయాంలో డిసెంబర్ నెలలో రైతుబంధు పడేదని, కానీ ఇప్పుడు కోతల సమయం వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వం వేయలేదని విమర్శించారు.

రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలనలో రైతుబంధును నిలిపివేసి 'రాహుల్ బంధు' పేరుతో కొత్త పథకం తెచ్చారని ఎద్దేవా చేశారు. తన పదవిని కాపాడుకోవడం ..మిగతా 2లో

## తెలంగాణ రాజ్యసభ స్థానాలు
# ఏకగ్రీవం

**సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి ఎన్నిక**
**అధికారికంగా ప్రకటించిన ఎన్నికల అధికారి**
**రెండోసారి రాజ్యసభకు సింఘ్వీ**
**సీఎం సలహాదారు పదవికి వేం రాజీనామా**
**వివాదాలకు దూరంగా ఉంటానని హామీ**
**తెలంగాణ సమస్యలపై పోరాడతామని స్పష్టం**



02

## టీవీకే అధినేత విజయ్‌కి
# సీబీఐ సమన్లు

**మార్చి 10న విచారణకు హాజరుకావాలని ఆదేశం**
**కరూర్ తొక్కిసలాట కేసులో కీలక పరిణామం**
**మరింత లోతుగా విచారించనున్న దర్యాప్తు సంస్థ**
**సభకు పోలీసులు భద్రత కల్పించారా?**
**స్థానిక నేతలు బాధ్యతగా వ్యవహరించారా?**
**అన్న కోణంలో సాగనున్న సీబీఐ ఎంక్వైరీ !**



03

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెట్టి
# ఈవీ స్కూటర్ల హామీలా?

**ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయన్న సంజయ్**
**పెన్షన్లు ఇవ్వడానికి నిధులు లేవని సాకులు చెబుతున్నారని మండిపాటు**
**మూసీ ప్రాజెక్టు కోసం వేల కోట్లు ఎక్కడి నుంచి వస్తున్నాయని ప్రశ్న**

**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**

కాలేజీ విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటర్లు పంపిణీ చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీసింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రజా భవన్‌లో జరిగిన కార్యక్రమంలో సీఎం ఈ కీలక ప్రకటన చేయగా, దీనిపై కేంద్ర సహాయ మంత్రి ..మిగతా 2లో




## భారతీయుల భద్రతకే
# ప్రథమ ప్రాధాన్యం

**విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ వెల్లడి**
**మిడిల్ ఈస్ట్ ఉద్రిక్తతలపై పార్లమెంట్‌లో ప్రకటన**
**ప్రజల పరిస్థితిపై తీవ్ర ఆందోళన**
**ప్రధాని మోడీ పర్యవేక్షిస్తున్నారన్న మంత్రి**
**ఇంధన భద్రతపై ప్రభుత్వం అప్రమత్తం**
**ప్రపంచ శాంతికి కృషి చేయాలని పిలుపు**

**న్యూఢిల్లీ, (ప్రజాక్షేత్రం):**

పశ్చిమాసియా ప్రాంతంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు ప్రపంచ వ్యాప్తంగా ఆందోళన కలిగిస్తున్నాయని కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ తెలిపారు. అక్కడి పరిస్థితులను భారత ప్రభుత్వం నిశితంగా గమనిస్తోందని, పరిస్థితులపై ఎప్పటికప్పుడు అంచనాలు వేస్తూ తగిన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సమస్యలు యుద్ధం ద్వారా కాకుండా చర్చలు, దౌత్యపరమైన ప్రయత్నాల ద్వారా పరిష్కారం కావాలని భారత్ విశ్వసిస్తుందని ఆయన స్పష్టం చేశారు. పార్లమెంట్ ఉభయ సభల్లో పశ్చిమాసియా ..మిగతా 3లో



# తెలంగాణ రాజ్యసభ స్థానాలు ఏకగ్రీవం

- సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి ఎన్నిక
- అధికారికంగా ప్రకటించిన ఎన్నికల అధికారి
- రెండోసారి రాజ్యసభకు సింఘ్వీ
- సీఎం సలహాదారు పదవికి వేం రాజీనామా
- వివాదాలకు దూరంగా ఉంటానని హామీ
- తెలంగాణ సమస్యలపై పోరాడతామని స్పష్టం



హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):

తెలంగాణ రాష్ట్రం నుంచి ఖాళీ అయిన రెండు రాజ్యసభ స్థానాలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అభిషేక్ మను సింఘ్వీ మరియు వేం నరేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నామినేషన్ల ఉపసంహరణకు నిర్ణయించిన గడువు ముగిసిన తర్వాత ఈ ఇద్దరూ పోటీ లేకుండా గెలిచినట్లు అసెంబ్లీ ఎన్నికల అధికారులు అధికారికంగా ప్రకటించారు. అనంతరం ఎన్నికల రిటర్నింగ్ అధికారి వారి ఎన్నికను ధృవీకరిస్తూ నియామక పత్రాలను అందజేశారు.రాజ్యసభ సభ్యత్వం లభించిన నేపథ్యంలో వేం నరేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీతో పాటు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు చెప్పారు. తనను రాజ్యసభకు ఎంపిక చేయడంలో సహకరించిన కాంగ్రెస్ పార్టీ నేతలందరికీ కూడా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

**కాంగ్రెస్ అభ్యర్థుల ఏకగ్రీవ ఎన్నిక**

ఈ రాజ్యసభ స్థానాలకు కాంగ్రెస్ పార్టీ తరఫున అభిషేక్ మను సింఘ్వీ మరియు వేం నరేందర్ రెడ్డి నామినేషన్లు దాఖలు చేశారు. వీరితో పాటు స్వతంత్ర అభ్యర్థిగా సాయన్న కూడా నామినేషన్ సమర్పించారు. అయితే నామినేషన్ పరిశీలన సమయంలో సాయన్న సమర్పించిన పత్రాల్లో అవసరమైన పది మంది ఎమ్మెల్యేల సంతకాలు లేకపోవడం బయటపడింది.నిబంధనలకు అనుగుణంగా సంతకాలు లేకపోవడంతో ఎన్నికల అధికారులు ఆయన నామినేషన్‌ను తిరస్కరించారు. దీంతో పోటీలో కాంగ్రెస్ అభ్యర్థులు మాత్రమే మిగిలారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసే సరికి మరెవరూ బరిలో లేకపోవడంతో అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారికంగా ప్రకటించారు.

**రెండోసారి రాజ్యసభకు సింఘ్వీ**

అభిషేక్ మను సింఘ్వీ దేశంలోని ప్రముఖ న్యాయవాదుల్లో ఒకరుగా పేరుపొందారు. ఆయన సుప్రీంకోర్టులో సీనియర్ అడ్వకేట్‌గా సేవలందిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి కూడా ఆయన చాలా కాలంగా న్యాయ సలహాదారుగా వ్యవహరిస్తున్నారు.ఇప్పటికే ఒకసారి రాజ్యసభ సభ్యుడిగా పనిచేసిన సింఘ్వీకి కాంగ్రెస్ పార్టీ మరోసారి అవకాశం కల్పించింది. ఏఐసీసీ కోటా కింద తెలంగాణ నుంచి ఆయనను రాజ్యసభకు పంపాలని పార్టీ నిర్ణయించింది. న్యాయ రంగంలో విశేష అనుభవం ఉన్న వ్యక్తిగా సింఘ్వీకి పార్టీ లోపల కూడా మంచి గౌరవం ఉంది. పార్లమెంట్‌లో చట్టపరమైన అంశాలపై లోతైన అవగాహనతో మాట్లాడగల నాయకుడిగా ఆయనకు గుర్తింపు ఉంది. అందువల్ల కాంగ్రెస్ పార్టీ తరఫున రాజ్యసభలో కీలక పాత్ర పోషించే అవకాశం ఆయనకు ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

**వేం నరేందర్ రెడ్డికి సీఎం మద్దతు**

రాజ్యసభకు ఎన్నికైన మరో అభ్యర్థి వేం నరేందర్ రెడ్డి. ఆయనకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని రాజకీయ వర్గాల్లో చెప్పుకుంటారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ముందు నుంచే రేవంత్ రెడ్డికి నరేందర్ రెడ్డి మద్దతుగా నిలిచారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.ఈ నేపథ్యంలో ఆయనకు రాజ్యసభ సభ్యత్వం లభించడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక పాత్ర పోషించినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. పార్టీ అంతర్గతంగా అనేక మంది ఆశావహులు ఉన్నప్పటికీ చివరికి నరేందర్ రెడ్డికే అవకాశం దక్కింది.

**సీఎం సలహాదారు పదవికి రాజీనామా**

వేం నరేందర్ రెడ్డి ఇటీవల వరకు ముఖ్యమంత్రి సలహాదారుగా పనిచేశారు. రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేయాలంటే ఆ పదవికి రాజీనామా చేయాల్సి రావడంతో ఆయన ముందుగా రాజీనామా చేసి తరువాత నామినేషన్ దాఖలు చేశారు.కాంగ్రెస్ పార్టీలో రాజ్యసభ టికెట్ కోసం అనేక మంది నేతలు ప్రయత్నాలు చేశారు. మొత్తం 16 మంది వరకు సీనియర్ నాయకులు ఆశావహులుగా ఉన్నారని సమాచారం. అయినప్పటికీ పార్టీ అధిష్ఠానం చివరకు వేం నరేందర్ రెడ్డినే అభ్యర్థిగా ప్రకటించింది.ఈ నిర్ణయానికి పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ వంటి నేతలు కూడా మద్దతు తెలిపినట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఈ విషయంలో కీలకంగా వ్యవహరించినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

**నాలుగు దశాబ్దాల రాజకీయ అనుభవం**

వేం నరేందర్ రెడ్డి మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం అర్పనపల్లి గ్రామానికి చెందినవారు. ఆయన వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. ప్రస్తుతం ఆయన వయస్సు 67 సంవత్సరాలు.రాజకీయాల్లో ఆయనకు నాలుగు దశాబ్దాలకు పైగా అనుభవం ఉంది. 2004లో మహబూబాబాద్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆ తరువాత జరిగిన ఎన్నికల్లో కూడా ఆయన పోటీ చేసినప్పటికీ విజయం సాధించలేకపోయారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా పోటీ చేసి పరాజయం పాలయ్యారు.అయినా కూడా పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ రాజకీయాల్లో కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలో ఆయనకు రాజ్యసభ సభ్యత్వం రావడం ఆయన రాజకీయ జీవితంలో కీలక మలుపుగా భావిస్తున్నారు.

**రేవంత్ రెడ్డితో సన్నిహిత అనుబంధం**

వేం నరేందర్ రెడ్డి మొదట నుంచి తెలుగుదేశం పార్టీలో రాజకీయ జీవితం ప్రారంభించారు. అదే సమయంలో రేవంత్ రెడ్డి కూడా టీడీపీలోనే ఉండడంతో ఇద్దరి మధ్య సన్నిహిత సంబంధాలు ఏర్పడ్డాయి.తరువాత ఇద్దరూ కాంగ్రెస్ పార్టీలో చేరిన తరువాత కూడా వారి అనుబంధం కొనసాగింది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి జరిగిన రాజకీయ పోరాటంలో నరేందర్ రెడ్డి కూడా చురుకుగా పాల్గొన్నారు.ఆర్థిక సహాయం నుంచి ప్రారంభించి వివిధ కార్యక్రమాల్లో రేవంత్ రెడ్డికి ఆయన మద్దతుగా నిలిచినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ కారణంగానే ఆయనకు ఇప్పుడు రాజ్యసభ సభ్యత్వం లభించిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**మీడియాతో వేం నరేందర్ రెడ్డి**

రాజ్యసభకు ఎన్నికైన అనంతరం వేం నరేందర్ రెడ్డి అసెంబ్లీలో మీడియాతో మాట్లాడారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి నుంచి ధృవీకరణ పత్రం అందుకున్న తర్వాత ఆయన మీడియా ప్రతినిధులతో తన అభిప్రాయాలను పంచుకున్నారు.తాను ఎప్పుడూ వివాదాలకు దూరంగా ఉండే వ్యక్తినని చెప్పారు. పార్టీ ప్రయోజనాలే తనకు ముఖ్యమని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.రేవంత్ రెడ్డితో తనకు స్నేహ సంబంధాలు ఉన్నాయని ఆయన అంగీకరించారు. అయితే సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాల గురించి తనకు పెద్దగా తెలియదని చెప్పారు.తనకు కొత్త విషయాలు నేర్చుకోవడం అంటే ఎంతో ఇష్టమని కూడా ఆయన అన్నారు. ఇప్పటి వరకు తన పని విధానం ఒకలా ఉండేదని, ఇకపై పార్లమెంట్ వేదికపై మరో విధంగా పనిచేయాల్సి ఉంటుందని చెప్పారు.

**తెలంగాణ సమస్యలపై రాజ్యసభలో పోరాటం**

2004 నుంచి 2009 వరకు ఎమ్మెల్యేగా పనిచేసిన అనుభవం తనకు ఉందని వేం నరేందర్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. ఇకపై పార్లమెంట్ వేదికగా తెలంగాణ ప్రజల సమస్యలను ప్రస్తావిస్తానని చెప్పారు.రాజ్యసభలో తెలంగాణకు సంబంధించిన అంశాలను బలంగా ప్రస్తావించి పరిష్కారం కోసం ప్రయత్నిస్తానని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం తన శక్తివంచన లేకుండా పనిచేస్తానని హామీ ఇచ్చారు. రాజ్యసభ సభ్యత్వం కల్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి మరోసారి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తమపై నమ్మకం ఉంచిన పార్టీకి తగిన విధంగా సేవ చేస్తానని చెప్పారు.మొత్తంగా తెలంగాణ నుంచి రాజ్యసభకు అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం రాష్ట్ర రాజకీయాల్లో ప్రాధాన్యం సంతరించుకుంది. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఈ ఇద్దరు నేతలు పార్లమెంట్‌లో తెలంగాణ తరఫున కీలకంగా వ్యవహరించే అవకాశముందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఆడబిడ్డల కన్నీళ్లు మంచిది కాదు

మొదటిపేజీ తరువాయి

వెలుగుమట్ల బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైఖరిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ బాధితులకు తక్షణ సహాయం అందించాలని డిమాండ్ చేశారు.

ఖమ్మం నగరంలోని అంబేద్కర్ లో వెలుగుమట్ల ఘటనకు సంబంధించిన బాధితులతో కవిత సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబ సభ్యులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ఆరోగ్య సమస్యలు, ఆర్థిక పరిస్థితి గురించి వివరాలు సేకరించారు. ఈ ఘటన కారణంగా చాలా మంది తీవ్ర మానసిక వేదనను అనుభవిస్తున్నారని బాధితులు ఆమె దృష్టికి తీసుకొచ్చారు. కొందరు ఇప్పటికీ వైద్య చికిత్స పొందుతున్నారని, ఆర్థికంగా కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా కవిత వారికి ధైర్యం చెబుతూ అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

బాధితులను పరామర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడిన కవిత ప్రభుత్వ వైఖరిపై విమర్శలు గుప్పించారు. ఘటన జరిగినప్పటి నుంచి ఇప్పటివరకు బాధితులకు ప్రభుత్వం సరైన సహాయం అందించలేదని ఆమె ఆరోపించారు. బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా అవసరమైన వైద్య సేవలు కూడా అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. బాధితుల ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని వెంటనే వైద్య సహాయం అందించాల్సిన అవసరం ఉందన్నారు. కానీ ఇప్పటివరకు ప్రభుత్వ తరఫున సరైన చర్యలు కనిపించలేదని విమర్శించారు. బాధితుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని కవిత వ్యాఖ్యానించారు.

**ధర్నాకు దిగిన కవిత**

బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ కవిత అనంతరం ఖమ్మం నగరంలో ఆందోళన చేపట్టారు. ఖమ్మంలోని ఖమ్మం జేపీ జంక్షన్ వద్ద ఆమె నిరసన కార్యక్రమం నిర్వహించారు. బాధితులతో కలిసి జడ్పీ కూడలిలో రోడ్డుపై బైఠాయించి ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా వెలుగుమట్ల బాధితులకు తక్షణ న్యాయం చేయాలని నినాదాలు చేశారు. బాధితులకు ప్రభుత్వం వెంటనే ఆర్థిక సహాయం ప్రకటించాలని, అవసరమైన వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని కవిత స్పష్టం చేశారు. జడ్పీ కూడలిలో కవిత ధర్నాకు దిగడంతో అక్కడ భారీగా ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. రోడ్డుపై నిరసన కార్యక్రమం నిర్వహించడంతో ఇరువైపులా వాహనాలు పెద్ద ఎత్తున నిలిచిపోయాయి. ముఖ్యంగా నగరంలోకి వచ్చే ప్రధాన రహదారులపై ట్రాఫిక్ నెమ్మదించింది. దీంతో వాహనదారులు కొంతసేపు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పోలీసులు వెంటనే ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ట్రాఫిక్‌ను మళ్లించే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ కొంతసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది.

**పోలీసుల జోక్యం**

సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకున్నారు. పరిస్థితిని సమీక్షించిన అనంతరం కవితతో మాట్లాడి పరిస్థితిని సర్దిచెప్పారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నిరసన కార్యక్రమాన్ని ముగించాలని పోలీసులు కోరారు. పోలీసుల విజ్ఞప్తిని గౌరవించిన కవిత కొంతసేపటి తరువాత తన నిరసనను విరమించుకున్నారు. అనంతరం బాధితులతో కలిసి అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ వెలుగుమట్ల ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు జరగాలని డిమాండ్ చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. బాధిత కుటుంబాలకు సరైన న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. బాధితులకు ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా దీర్ఘకాలిక వైద్య సహాయం కూడా అందించాలని ఆమె సూచించారు. బాధితులు మళ్లీ సాధారణ జీవితానికి తిరిగి వచ్చేలా ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరించాలని కోరారు.

**తెలంగాణ జాగృతి అండ**

బాధితులకు తెలంగాణ జాగృతి సంస్థ అన్ని విధాలుగా అండగా ఉంటుందని కవిత స్పష్టం చేశారు. అవసరమైతే మరిన్ని కార్యక్రమాలు నిర్వహించి వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. బాధితుల కోసం న్యాయపరమైన సహాయం అందించేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని తెలిపారు. వెలుగుమట్ల ఘటనపై రాజకీయంగా కూడా చర్చ కొనసాగుతోంది. వివిధ రాజకీయ పార్టీలు ఈ అంశంపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాయి. బాధితులకు తక్షణ న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో కవిత చేసిన పర్యటన, నిర్వహించిన నిరసన కార్యక్రమం రాష్ట్ర రాజకీయాల్లో మరోసారి చర్చకు దారితీసింది. బాధితులకు ప్రభుత్వం ఎలాంటి సహాయం అందిస్తుంది, ఈ ఘటనపై తదుపరి చర్యలు ఏమిటన్న అంశాలపై ఆసక్తి నెలకొంది. వెలుగుమట్ల ఘటనలో బాధితులు న్యాయం కోసం ఎదురుచూస్తున్నారు. తమ సమస్యలను ప్రభుత్వం గుర్తించి తగిన చర్యలు తీసుకుంటుందనే ఆశతో ఉన్నారు. కవిత పర్యటనతో ఈ సమస్య మళ్లీ ప్రధాన చర్చగా మారింది. బాధితులకు సరైన న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని స్థానికులు కూడా కోరుతున్నారు. ఈ ఘటనపై ప్రభుత్వ నిర్ణయాలు ఏమిటన్నది ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.

## రాహుల్ బంధు కింద ఢిల్లీకి రూ.1000 కోట్లు

మొదటిపేజీ తరువాయి



కోసం రేవంత్ రాహుల్ బంధు పథకం కింద గాంధీ కుటుంబానికి వెయ్యి కోట్ల రూపాయలు ఇస్తున్నాడని ఆరోపించారు. అందుకే కేసీఆర్ ముందే చెప్పారని, ఆలోచించి జాగ్రత్తగా ఓటు వేయాలని సూచించారని తెలిపారు. రేవంత్ రెడ్డి మూడుసార్లు రైతుబంధును ఎగ్గొట్టారని విమర్శించారు.

"నేను రుణమాఫీ చేశానని అనుకుంటున్నా, రైతుబంధు వేశానని అనుకుంటున్నా" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల అన్నారని, అసలు ఆయన ముఖ్యమంత్రేనా అని నిలదీశారు. మరి ముఖ్యమంత్రిగా మీరెందుకు ఉన్నారని ప్రశ్నించారు. రైతుబంధు వేస్తే, రుణమాఫీ ఇస్తే మీకు తెలియకుండా ఉండటమేమిటని అన్నారు. హైదరాబాద్‌లో దోమలు బాగా పెరిగిపోయాయని, కానీ నగరంలో చెత్తను మాత్రం తీయడం లేదని విమర్శించారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెట్టి ఈవీ స్కూటర్ల హామీలా?

మొదటిపేజీ తరువాయి



బండి సంజయ్ 'ఎక్స్' వేదికగా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రభుత్వ ప్రాధాన్యతలు ఎటు వెళుతున్నాయో అర్థం కావడం లేదని ఆయన మండిపడ్డారు.

బండి సంజయ్ తన విమర్శల్లో ప్రధానంగా కాలేజీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రస్తావించారు. ఓవైపు వేల కోట్ల ఫీజులు పెండింగ్‌లో ఉన్నాయని, దీని కారణంగా విద్యార్థులు ఇబ్బందులు పడుతుంటే... మరోవైపు, అవేమీ పట్టించుకోకుండా ఉచిత ఈవీ స్కూటర్లు ఇస్తామని వాగ్దానాలు చేయడం ప్రజలను వంచించడమేనని ధ్వజమెత్తారు. దళితులు, గిరిజనులకు పంపిణీ చేయడానికి భూములు లేవని చెబుతున్న ప్రభుత్వం, జర్నలిస్టులు, మూసీ బాధితులకు ఫ్యూచర్ సిటీలో స్థలాలు ఎలా ఇస్తుందని ఆయన ప్రశ్నించారు. పెన్షన్లు ఇవ్వడానికి నిధులు లేవని సాకులు చెబుతున్నారని... మరి, మూసీ ప్రాజెక్టు కోసం వేల కోట్లు ఎక్కడి నుంచి వస్తున్నాయని నిలదీశారు.

రాష్ట్రంలో పాలన గాడి తప్పిందని బండి సంజయ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజలకు దోమల బెడద పెరిగిందని... ప్రజలు తమ పని తాము చేసుకుంటున్నా, కాంగ్రెస్ నేతలు దోమల్లా వచ్చి ఇబ్బంది పెడుతున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## మీరు అసలు మనుషులేనారా.. వీటిని కూడా కల్తీ చేస్తారా..!

మొదటిపేజీ తరువాయి

ఎక్కడ చూసినా ఆహార పదార్థాలను కల్తీ చేస్తూ ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి వ్యాపారం చేస్తున్నారు దుర్మార్గులు. కనీస మానవత్వం కూడా లేకుండా ధనార్జనే లక్ష్యంగా ఈ కల్తీదందా నడుస్తోంది. వివరాల్లోకి వెళితే.. గచ్చిబౌలి పరిధిలో కల్తీ నూనెలు, గోధుమ పిండి తయారీ గుట్టు రట్టు చేశారు SOT పోలీసులు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో కల్తీ ఆహార పదార్థాలను తయారు చేసి మార్కెట్‌లో విక్రయిస్తున్న ముఠాను మాదాపూర్ SOT పోలీసులు పట్టుకున్నారు. శేరిలింగంపల్లి SOT టీమ్ గచ్చిబౌలి పరిధిలోని వట్టి నాగులపల్లి ఇందిరమ్మ కాలనీలో ఉన్న శ్రీ జస్నాత్ ట్రేడర్స్ అనే దుకాణంపై దాడి నిర్వహించారు.

దాడిలో రాజస్థాన్‌కు చెందిన దుకాణ యజమాని గడువు ముగిసిన వివిధ కంపెనీల వంట నూనెలను సేకరించి, వాటిని సోయాబీన్ నూనెతో కలిపి గోల్డ్ ఫేస్ లైట్, రాజ్ గోల్డ్ పామ్ ఆయిల్, గోల్డ్ డ్రై, గోల్డ్ ఫ్రెష్, హెల్త్ కేర్, నంది ప్యూర్ పూజా ఆయిల్ వంటి పేర్లతో మళ్లీ ప్యాకింగ్ చేసి మార్కెట్‌లో విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. అదేవిధంగా పలు కంపెనీలకు చెందిన గడువు ముగిసిన గోధుమ పిండిని సేకరించి జస్నాత్ గోల్డ్ చక్కి అట్టా పేరుతో తిరిగి ప్యాక్ చేసి అమ్ముతున్నట్లు బయటపడింది.

ఈ దాడిలో పోలీసులు మొత్తం 5,026 లీటర్ల కల్తీ వంట నూనె (సుమారు రూ.10,55,460 విలువ) , 5,192 కిలోల గోధుమ పిండి (సుమారు రూ.3,11,520 విలువ) స్వాధీనం చేసుకున్నారు. ఇవి కాకుండా ఒక వెయింగ్ మెషిన్, ఒక ఆయిల్ ఫిల్టర్ మెషిన్, ఒక గోధుమ ఫిల్టర్ మెషిన్, ఖాళీ సంచులు, రెండు మొబైల్ ఫోన్లు , TS07UL2884 నంబర్ టెంపో ట్రాలీ ఆటోను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

స్వాధీనం చేసుకున్న మొత్తం వస్తువుల విలువ రూ.21,91,980గా అంచనా వేశారు. ఈ కేసులో రాజస్థాన్‌కు చెందిన భన్వర్ రామ్ జాట్ (46) అతని కుమారుడు, అశోక్ కుమార్ (22)లను పోలీసులు అదుపులోకి తీసుకుని, స్వాధీనం చేసుకున్న వస్తువులతో పాటు గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. ఈ ఘటనపై గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.




## కవిత, కేజ్రీవాల్ కు ఢిల్లీ హైకోర్టు నోటీసులు

- సీబీఐ కేసులో నిందితులను విముక్తి చేసిన రౌస్ అవెన్యూ కోర్టు
- కోర్టు తీర్పును ఢిల్లీ హైకోర్టులో సవాల్ చేసిన సీబీఐ
- రివిజన్ పిటిషన్ పై వివరణ ఇవ్వాలంటూ నిందితులకు హైకోర్టు నోటీసులు




న్యూఢిల్లీ, (ప్రజాక్షేత్రం):

దేశ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టించిన ఢిల్లీ లిక్కర్ స్కామ్ మళ్లీ కీలక మలుపు తిరిగింది. ఫిబ్రవరి 27న రౌస్ అవెన్యూ కోర్టు అరవింద్ కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా, కల్వకుంట్ల కవిత సహా మొత్తం 23 మందిని ఈ కేసు నుండి విముక్తి చేస్తూ తీర్పును వెలువరించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కోర్టు తీర్పును ఢిల్లీ హైకోర్టులో సీబీఐ సవాల్ చేసింది. ఈ క్రమంలో సీబీఐ పిటిషన్ పై ఈరోజు హైకోర్టు విచారణ జరిపింది.

ఈ విచారణలో భాగంగా ధర్మాసనం కేజ్రీవాల్, కవిత, సిసోడియాతో పాటు మిగిలిన నిందితులందరికీ నోటీసులు జారీ చేసింది. సీబీఐ దాఖలు చేసిన ఈ రివిజన్ పిటిషన్‌పై వివరణ ఇవ్వాలని ఆదేశించింది. విచారణ సందర్భంగా సీబీఐ తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపిస్తూ... విచారణాధికారిపై కోర్టు చేసిన వ్యాఖ్యలు దర్యాప్తు సంస్థల మనోధైర్యాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని పేర్కొన్నారు. దీనిపై స్పందించిన హైకోర్టు, దర్యాప్తు సంస్థ, విచారణాధికారిపై ట్రయల్ కోర్టు చేసిన ప్రతికూల వ్యాఖ్యలపై స్టే విధిస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది.

అంతేకాకుండా, సీబీఐ కేసులో నిందితులు విడుదలయ్యారు కాబట్టి ఈడీ దాఖలు చేసిన మనీ లాండరింగ్ కేసు విచారణను కూడా నిలిపివేయాలని నిందితుల తరఫు న్యాయవాదులు కోరగా.. హైకోర్టు భిన్నంగా స్పందించింది. సీబీఐ రివిజన్ పిటిషన్‌పై నిర్ణయం తీసుకునే వరకు మనీ లాండరింగ్ కేసు విచారణను వాయిదా వేయాలని ట్రయల్ కోర్టుకు సూచించింది. తదుపరి విచారణను వచ్చే సోమవారానికి వాయిదా వేసింది.

# టీవీకే అధినేత విజయ్‌కి సీబీఐ సమన్లు

- మార్చి 10న విచారణకు హాజరుకావాలని ఆదేశం
- కరూర్ తొక్కిసలాట కేసులో కీలక పరిణామం
- మరింత లోతుగా విచారించనున్న దర్యాప్తు సంస్థ
- సభకు పోలీసులు భద్రత కల్పించారా?
- స్థానిక నేతలు బాధ్యతగా వ్యవహరించారా?
- అన్న కోణంలో సాగనున్న సీబీఐ ఎంక్వైరీ !

తమిళనాడు, (ప్రజాక్షేత్రం):

తమిళనాడులో సంచలనం రేపిన కరూర్ తొక్కిసలాట ఘటన కేసులో దర్యాప్తు మరోసారి కీలక మలుపు తిరిగింది. ఈ ఘటనకు సంబంధించి టీవీకే పార్టీ అధినేత, ప్రముఖ సినీ నటుడు విజయ్ కి సీబీఐ మరోసారి సమన్లు జారీ చేసింది. మార్చి 10న విచారణకు హాజరుకావాలని దర్యాప్తు సంస్థ ఆదేశించింది. కరూర్‌లో జరిగిన భారీ ప్రజాసభలో చోటుచేసుకున్న తొక్కిసలాటలో 41 మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనపై విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో ఈ సమన్లు జారీ చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

**కరూర్ సభలో విషాద ఘటన**

గతేడాది సెప్టెంబర్ 27న తమిళనాడులోని Karur నగరంలో టీవీకే పార్టీ ఆధ్వర్యంలో భారీ ప్రజాసభ నిర్వహించబడింది. ఆ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు మాత్రమే కాకుండా వేలాదిమంది అభిమానులు, స్థానిక ప్రజలు కూడా భారీగా తరలివచ్చారు. సభలో నటుడు విజయ్ పాల్గొనడం వల్ల అభిమానుల ఉత్సాహం మరింత పెరిగింది. అయితే సభ ప్రారంభానికి ముందే వేదిక వద్దకు భారీగా జనసందోహం చేరుకోవడంతో పరిస్థితి అదుపుతప్పింది. ఒక్కసారిగా జనాలు ముందుకు దూసుకెళ్లడంతో తీవ్ర తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ ఘటనలో అనేక మంది తీవ్రంగా గాయపడగా, ఆసుపత్రికి తరలించిన వారిలో 41 మంది ప్రాణాలు కోల్పోయారు. మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన తమిళనాడులోనే కాకుండా దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీసింది.

**సుప్రీంకోర్టు ఆదేశాలతో సీబీఐ దర్యాప్తు**

ప్రాథమికంగా ఈ ఘటనపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అయితే ఘటన తీవ్రత దృష్ట్యా, అలాగే బాధిత కుటుంబాల నుంచి వచ్చిన వినతుల నేపథ్యంలో కేసును కేంద్ర దర్యాప్తు సంస్థకు అప్పగించాలని పలు వర్గాలు డిమాండ్ చేశాయి. ఈ నేపథ్యంలో విషయం సుప్రీంకోర్టు దృష్టికి వెళ్లింది.

సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఈ కేసును సీబీఐకి అప్పగించారు. అనంతరం సీబీఐ ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి ఘటనపై సమగ్ర దర్యాప్తు ప్రారంభించింది. సభ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు, అనుమతుల ప్రక్రియ, భద్రతా చర్యలు, జనసందోహ నియంత్రణ వంటి అంశాలపై అధికారులు లోతుగా విచారణ చేపడుతున్నారు.

**ఇప్పటికే పలుమార్లు విచారణకు హాజరు**

కరూర్ ఘటనకు సంబంధించి టీవీకే అధినేత విజయ్ ఇప్పటికే పలుమార్లు సీబీఐ ఎదుట విచారణకు హాజరయ్యారు. ముఖ్యంగా సభ నిర్వహణలో పార్టీ పాత్ర, కార్యక్రమానికి తీసుకున్న భద్రతా ఏర్పాట్లు, ప్రజల రాకపోకలను నియంత్రించేందుకు చేపట్టిన చర్యలపై దర్యాప్తు అధికారులు ఆయనను ప్రశ్నించినట్లు సమాచారం.

విజయ్ ఢిల్లీలోని సీబీఐ కార్యాలయానికి వెళ్లి పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. సభ నిర్వహణకు సంబంధించిన పత్రాలు, అనుమతులు, కార్యక్రమ నిర్వహణ బాధ్యతలు ఎవరి వద్ద ఉన్నాయనే అంశాలపై కూడా అధికారులు వివరాలు సేకరించారు.

**మరోసారి సమన్లు ఎందుకు?**

ఇప్పటివరకు సేకరించిన ఆధారాలు, సాక్ష్యాల ఆధారంగా మరికొన్ని అంశాలపై స్పష్టత అవసరమని సీబీఐ భావిస్తోంది. ముఖ్యంగా సభ నిర్వహణ సమయంలో జన సమూహాన్ని నియంత్రించేందుకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు, పోలీసులకు లేదా స్థానిక అధికారులకు ఎలాంటి సమాచారం ఇచ్చారు, కార్యక్రమానికి అనుమతులు ఎలా పొందారు అనే అంశాలపై దర్యాప్తు కొనసాగుతోంది.

ఈ నేపథ్యంలో విజయ్ నుంచి మరింత వివరణ అవసరమని భావించిన సీబీఐ అధికారులు ఆయనకు మరోసారి సమన్లు జారీ చేసినట్లు వెల్లడించారు. మార్చి 10న విచారణకు హాజరై మరిన్ని వివరాలు అందించాలని సూచించారు.

**సభ అనుమతులపై విచారణ**

ఈ కేసులో ప్రధానంగా సభ నిర్వహణకు సంబంధించిన అనుమతుల అంశం కీలకంగా మారింది. సభకు ఎన్ని మంది హాజరవుతారని అంచనా వేశారు, జన సందోహాన్ని నియంత్రించేందుకు ఏ విధమైన ఏర్పాట్లు చేశారు, పోలీసు బందోబస్తు ఎంత మేర ఏర్పాటు చేశారు వంటి అంశాలను సీబీఐ పరిశీలిస్తోంది. అలాగే సభ నిర్వహణకు సంబంధించి టీవీకే పార్టీ బాధ్యతలు ఎంతవరకు ఉన్నాయి, స్థానిక నిర్వాహకులు తీసుకున్న చర్యలు ఏమిటి అనే విషయాలపై కూడా విచారణ కొనసాగుతోంది.

**ప్రభుత్వం, పార్టీ వాదనల పరిశీలన**

ఈ ఘటనపై తమిళనాడు ప్రభుత్వ వర్గాలు, టీవీకే పార్టీ నాయకులు వేర్వేరు అభిప్రాయాలు వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. సభకు భారీగా ప్రజలు రావడంతో పరిస్థితి అదుపు తప్పిందని కొందరు పేర్కొనగా, సరైన ఏర్పాట్లు లేకపోవడం వల్లే ప్రమాదం జరిగిందని మరికొందరు ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఇరు వర్గాల వాదనలను సీబీఐ అధికారులు పరిశీలిస్తున్నారు. సభకు సంబంధించిన వీడియోలు, ఫోటోలు, సాక్షుల వాంగ్మూలాలు, అధికారుల నివేదికలను కూడా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలు న్యాయం కోసం పోరాటం కొనసాగిస్తున్నాయి. బాధిత కుటుంబాలకు న్యాయం జరగాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనలో జరిగిన నిర్లక్ష్యంపై బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. సీబీఐ దర్యాప్తు పూర్తయ్యాక నిజాలు వెలుగులోకి వస్తాయని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**రాజకీయంగా కూడా చర్చ**

కరూర్ తొక్కిసలాట ఘటన తమిళనాడు రాజకీయాల్లో కూడా పెద్ద చర్చకు దారితీసింది. ముఖ్యంగా విజయ్ రాజకీయ రంగ ప్రవేశం చేసిన తర్వాత జరిగిన ఈ ఘటన రాజకీయంగా కూడా ప్రాధాన్యత సంతరించుకుంది.

టీవీకే పార్టీ కార్యక్రమాలకు భారీగా ప్రజలు హాజరవుతున్న నేపథ్యంలో భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేయాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. ఇప్పటివరకు సేకరించిన ఆధారాలను పరిశీలిస్తూ సీబీఐ అధికారులు దర్యాప్తును ముందుకు తీసుకెళ్తున్నారు. అవసరమైతే మరికొంతమందిని కూడా విచారణకు పిలిచే అవకాశం ఉందని సమాచారం.

విజయ్ విచారణకు హాజరైన తర్వాత కేసు దర్యాప్తులో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. దీంతో కరూర్ తొక్కిసలాట ఘటనపై దర్యాప్తు ఎలాంటి మలుపు తిరుగుతుందన్నదానిపై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది.



# ఒలింపిక్స్ లక్ష్యంగా తెలంగాణ

మొదటిపేజీ తరువాయి

అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో నిర్మించనున్న "యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ" ప్రాజెక్టుపై విస్తృతంగా చర్చ జరిగింది. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా క్రీడా మైదానాలు, శిక్షణ కేంద్రాలు, విద్యా సదుపాయాలు ఉండేలా యూనివర్సిటీ నిర్మాణాన్ని చేపట్టాలని సీఎం సూచించారు.

**అంతర్జాతీయ ప్రమాణాలతో స్పోర్ట్స్ యూనివర్సిటీ**

సమీక్షా సమావేశంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ నిర్మాణానికి సంబంధించి అధికారులు రూపొందించిన పలు డిజైన్లను ముఖ్యమంత్రి పరిశీలించారు. మైదానాల నిర్మాణం నుంచి హాస్టల్ సదుపాయాల వరకు అన్ని అంశాలను జాగ్రత్తగా పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రపంచ స్థాయి క్రీడాకారులను తయారు చేసేలా యూనివర్సిటీ ప్రణాళికలు ఉండాలని ఆయన స్పష్టం చేశారు. స్పోర్ట్స్ యూనివర్సిటీలో క్రీడాకారుల శిక్షణకు అవసరమైన అన్ని ఆధునిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. క్రీడాకారులకు నివాస సదుపాయాలు, వ్యాయామశాలలు, శారీరక సామర్థ్యాన్ని పెంపొందించే ప్రత్యేక శిక్షణ కేంద్రాలు, వైద్య సదుపాయాలు వంటి అంశాలు ఉండాలని తెలిపారు. క్రీడాకారులు చదువుతో పాటు శిక్షణను సమన్వయం చేసుకునేలా విద్యా కార్యక్రమాలను కూడా రూపొందించాలని సూచించారు.

**గచ్చిబౌలి స్టేడియం అభివృద్ధికి ప్రణాళిక**

హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఔట్‌డోర్ స్టేడియాన్ని పునరుద్ధరించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ప్రస్తుతం ఉన్న స్టేడియాన్ని ఆధునీకీకరించడంతో పాటు అక్కడ ఇండోర్ స్టేడియం కూడా నిర్మించాలని చెప్పారు. స్టేడియం ఆవరణలో స్పోర్ట్స్ యూనివర్సిటీ కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ ప్రణాళికలో భాగంగా క్రీడాకారుల కోసం హాస్టల్ భవనాలు, వివిధ క్రీడల కోసం ప్రత్యేక మైదానాలు, శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలు నిర్వహించేలా గచ్చిబౌలి ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని ఆయన తెలిపారు.



**నగరంలోని ఇతర స్టేడియాల ఆధునీకరణ**

హైదరాబాద్ నగరంలోని పలు ప్రముఖ స్టేడియాలను కూడా ఆధునీకరించాల్సిన అవసరం ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియం, ఎల్బీ స్టేడియం, సరూర్‌నగర్ స్టేడియంలను భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని అధికారులకు సూచించారు. ఈ స్టేడియాల్లో క్రీడాకారులకు మెరుగైన శిక్షణ సదుపాయాలు కల్పించడంతో పాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలు నిర్వహించేలా మౌలిక వసతులను మెరుగుపరచాలని సీఎం చెప్పారు. క్రీడాకారుల ప్రతిభను పెంపొందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా క్రీడా మౌలిక వసతులను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

**ఒలింపిక్స్ లక్ష్యంగా ప్రణాళిక**

తెలంగాణ రాష్ట్రం నుంచి భవిష్యత్తులో ఒలింపిక్స్, కామన్‌వెల్త్ వంటి అంతర్జాతీయ పోటీల్లో ఎక్కువ మంది క్రీడాకారులు పాల్గొనేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. క్రీడాకారుల ప్రతిభను చిన్న వయస్సులోనే గుర్తించి వారికి సరైన శిక్షణ ఇవ్వాలని తెలిపారు. ప్రతి జిల్లాలో క్రీడా మైదానాలు ఏర్పాటు చేయడం, ప్రతిభావంతులైన క్రీడాకారులను ఎంపిక చేసి ప్రత్యేక శిక్షణ ఇవ్వడం వంటి చర్యలను ప్రభుత్వం తీసుకుంటుందని చెప్పారు. అంతర్జాతీయ స్థాయి కోచ్‌లను తీసుకువచ్చి శిక్షణ ఇవ్వాలని కూడా ఆయన సూచించారు.

**హైదరాబాద్ అభివృద్ధిపై సీఎం దృష్టి**

ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ నగర అభివృద్ధిపై కూడా మాట్లాడారు. హైదరాబాద్ దేశంలో అత్యంత పురాతన మరియు ప్రాముఖ్యత కలిగిన నగరాల్లో ఒకటని అన్నారు. ఈ నగరానికి ఉన్న చారిత్రక ప్రాధాన్యతను కాపాడుతూ అభివృద్ధి చేయాలని ప్రభుత్వం సంకల్పించిందని తెలిపారు. నగరాన్ని అందంగా తీర్చిదిద్దేందుకు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ఆయన చెప్పారు. బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను పూర్తి చేశామని తెలిపారు. అలాగే బూమ్‌రుక్న్‌ఉద్‌దౌలా చెరువు అభివృద్ధి పనులు కూడా చేపట్టినట్లు వివరించారు. గతంలో నిర్లక్ష్యానికి గురైన ఈ ప్రాంతాలను ఇప్పుడు అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తున్నామని పేర్కొన్నారు. హైదరాబాద్ పాత నగర అభివృద్ధికి అవసరమైన నిధులను ప్రభుత్వం మంజూరు చేయడానికి సిద్ధంగా ఉందని సీఎం తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న అభివృద్ధి పనులను ప్రజలు పరిశీలించాలని, ప్రభుత్వానికి సహకరించాలని ఆయన కోరారు.

**రంజాన్ శుభాకాంక్షలు**

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం పెంపొందాలని ఆకాంక్షించారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు అసదుద్దీన్ ఓవైసీ, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అధికారులు కూడా సమావేశంలో పాల్గొని ప్రాజెక్టులకు సంబంధించిన వివరాలు సమర్పించారు.

**మహిళల హాకీ ప్రపంచకప్ క్వాలిఫయర్స్ ప్రారంభం**

హైదరాబాద్ గచ్చిబౌలి జీఎంసీ బాలయోగి స్టేడియంలో నిర్వహిస్తున్న మహిళల హాకీ వరల్డ్ కప్ క్వాలిఫయర్స్ టోర్నమెంట్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా భారత్ మరియు ఉరుగ్వే జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. వచ్చే ఆగస్టులో బెల్జియం మరియు నెదర్లాండ్స్‌లో జరగనున్న మహిళల హాకీ ప్రపంచకప్‌కు అర్హత సాధించే క్రమంలో ఈ క్వాలిఫయింగ్ మ్యాచ్‌లు జరుగుతున్నాయి. మార్చి 8 నుంచి 14 వరకు ఈ టోర్నమెంట్ హైదరాబాద్‌లో జరుగుతోంది. ఈ టోర్నమెంట్‌లో మొత్తం ఎనిమిది దేశాల జట్లు పాల్గొంటున్నాయి. గ్రూప్ ఏలో ఆస్ట్రియా, ఇంగ్లండ్, ఇటలీ, కొరియా జట్లు ఉన్నాయి. గ్రూప్ బీలో భారత్, స్కాట్‌లాండ్, ఉరుగ్వే, వేల్స్ జట్లు పోటీపడుతున్నాయి.

**క్రీడలకు ప్రాధాన్యత**

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో క్రీడలకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. యువతలో క్రీడల పట్ల ఆసక్తి పెంచేందుకు పలు కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. అంతర్జాతీయ స్థాయి పోటీలను రాష్ట్రంలో నిర్వహించడం ద్వారా క్రీడలకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని పేర్కొన్నారు. క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో విజయాలు సాధించి రాష్ట్రానికి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ప్రభుత్వం అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు. క్రీడాకారులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై మ్యాచ్‌ను వీక్షించారు. ఇలా తెలంగాణలో క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు భవిష్యత్తులో రాష్ట్ర క్రీడాకారులకు కొత్త అవకాశాలు కల్పిస్తాయని అధికారులు భావిస్తున్నారు.

# భారతీయుల భద్రతకే ప్రథమ ప్రాధాన్యం

మొదటిపేజీ తరువాయి

పరిస్థితులపై జైశంకర్ కీలక ప్రకటన చేశారు.

**పార్లమెంట్‌లో విదేశాంగ మంత్రి ప్రకటన**

సోమవారం పార్లమెంట్ సమావేశాల సందర్భంగా రాజ్యసభ మరియు లోక్‌సభలో పశ్చిమాసియా పరిస్థితులపై విదేశాంగ మంత్రి జైశంకర్ వివరాలు వెల్లడించారు. ఆ ప్రాంతంలో పెరుగుతున్న ఉద్రిక్తతలు, యుద్ధ పరిస్థితులు ప్రపంచ శాంతికి ముప్పుగా మారే అవకాశముందని ఆయన పేర్కొన్నారు. ఈ పరిస్థితులను ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. సంబంధిత అన్ని శాఖలకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రధాని సూచించినట్లు తెలిపారు. ప్రపంచంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పరిస్థితులు ఏర్పడితే దాని ప్రభావం అనేక దేశాలపై పడుతుందని జైశంకర్ పేర్కొన్నారు. ముఖ్యంగా పశ్చిమాసియా ప్రాంతం అంతర్జాతీయ వాణిజ్యం, ఇంధన సరఫరాలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన వివరించారు. అందువల్ల అక్కడి పరిస్థితులు మరింత దిగజారకుండా ఉండేందుకు అన్ని దేశాలు శాంతియుత మార్గాలను అనుసరించాలని భారత్ కోరుతోందని చెప్పారు.

**భారతీయుల భద్రతపై ప్రత్యేక దృష్టి**

పశ్చిమాసియా దేశాల్లో నివసిస్తున్న భారతీయుల భద్రత మరియు సంక్షేమం ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యత అని జైశంకర్ స్పష్టం చేశారు. గల్ఫ్ ప్రాంతాల్లో సుమారు కోటి మంది భారతీయులు నివసిస్తున్నారని తెలిపారు. వారందరి భద్రత కోసం కేంద్ర ప్రభుత్వం నిరంతరం పరిస్థితులను పర్యవేక్షిస్తోందని చెప్పారు. ఇప్పటికే పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరగడంతో అక్కడి నుంచి భారతీయులను స్వదేశానికి తీసుకురావడానికి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు జైశంకర్ వెల్లడించారు. ఇప్పటి వరకు సుమారు 67 వేల మంది భారతీయులు భారత్‌కు తిరిగి వచ్చారని తెలిపారు. అవసరమైతే మరిన్ని చర్యలు తీసుకుని మిగిలిన వారిని కూడా సురక్షితంగా తీసుకురావడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. విదేశాల్లో ఉన్న భారతీయులకు సహాయం అందించేందుకు భారత రాయబార కార్యాలయాలు, కాన్సులేట్‌లు నిరంతరం పనిచేస్తున్నాయని మంత్రి పేర్కొన్నారు. ఎక్కడైనా అత్యవసర పరిస్థితి తలెత్తితే వెంటనే స్పందించేలా ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేశామని తెలిపారు.

**ఇంధన భద్రతపై ప్రభుత్వం అప్రమత్తం**

పశ్చిమాసియా ఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు పెరిగే అవకాశం ఉందని జైశంకర్ చెప్పారు. ఈ పరిస్థితి ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రభావం చూపే అవకాశముందని పేర్కొన్నారు. అయితే భారత వినియోగదారుల ప్రయోజనాలను కాపాడటం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. భారతదేశానికి అవసరమైన ఇంధన సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. చమురు ధరలు నియంత్రణలో ఉండేలా దౌత్యపరంగా పలు దేశాలతో చర్చలు కొనసాగిస్తున్నామని తెలిపారు. భారతీయ వినియోగదారులపై అదనపు భారం పడకుండా ఉండేలా అన్ని చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

**ఉద్రిక్తతలపై ముందుగానే భారత్ ఆందోళన**

పశ్చిమాసియా ప్రాంతంలో ఉద్రిక్తతలు పెరిగే అవకాశంపై భారత్ ముందుగానే ఆందోళన వ్యక్తం చేసినట్లు జైశంకర్ వెల్లడించారు. ఫిబ్రవరి 20న కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ఒక ప్రకటన విడుదల చేసి అన్ని పక్షాలు సహనంతో వ్యవహరించాలని కోరిందని చెప్పారు. అలాగే ఫిబ్రవరి 28న కూడా పరిస్థితులపై భారత్ తన ఆందోళనను స్పష్టంగా వ్యక్తం చేసిందని తెలిపారు. ఆ ప్రాంతంలో పెరుగుతున్న హింసాత్మక ఘటనలు, ప్రాణనష్టం పరిస్థితిని మరింత క్లిష్టంగా మారుస్తున్నాయని అన్నారు. ముఖ్యంగా ఇరాన్‌కు సంబంధించిన పరిణామాలు పరిస్థితిని మరింత ఉద్రిక్తంగా మార్చాయని ఆయన పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో శాంతియుత చర్చల ద్వారానే సమస్యకు పరిష్కారం లభిస్తుందని భారత్ విశ్వసిస్తోందని జైశంకర్ అన్నారు. అంతర్జాతీయ సమాజం కూడా శాంతి కోసం కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు.

**ప్రతిపక్ష నిరసనలు**

పశ్చిమాసియా పరిస్థితులపై పార్లమెంట్‌లో పూర్తి స్థాయి చర్చ జరపాలని కోరుతూ ప్రతిపక్ష పార్టీలు నిరసన వ్యక్తం చేశాయి. సోమవారం పార్లమెంట్ ప్రాంగణంలో పలువురు ప్రతిపక్ష ఎంపీలు ప్లకార్డులు ప్రదర్శిస్తూ ఆందోళన చేపట్టారు. ఈ నిరసనలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం పూర్తిగా వివరాలు వెల్లడించాలని వారు డిమాండ్ చేశారు. పశ్చిమాసియా పరిస్థితులు భారత ఆర్థిక వ్యవస్థ, ఇంధన భద్రతపై ప్రభావం చూపే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు. అందువల్ల పార్లమెంట్‌లో పూర్తి స్థాయి చర్చ నిర్వహించాలని ప్రతిపక్ష నేతలు కోరారు.



**రాజ్యసభలో ఉద్రిక్తత**

రాజ్యసభలో జైశంకర్ ప్రకటన చేసేందుకు సభాపతి సీపీ రాధాకృష్ణన్ ఆయనను ఆహ్వానించారు. అయితే ఆ సమయంలో ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున ఖర్గే మాట్లాడేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. పశ్చిమాసియాలో వేగంగా మారుతున్న పరిస్థితులపై స్వల్పకాలిక చర్చకు అవకాశం ఇవ్వాలని ఆయన అభ్యర్థించారు. అయితే ముందుగా విదేశాంగ మంత్రి ప్రకటనను వినాలని సభాపతి సూచించారు. జైశంకర్ ప్రకటన పూర్తయ్యాక ఖర్గే అభ్యర్థనపై స్పందిస్తామని తెలిపారు. దీంతో సభలో కొంతసేపు గందరగోళం నెలకొంది.

**ప్రతిపక్ష వాక్‌అవుట్**

జైశంకర్ ప్రసంగం ప్రారంభించిన వెంటనే కాంగ్రెస్ సహా ఇతర ప్రతిపక్ష పార్టీల సభ్యులు లేచి నిలబడి ఖర్గేకు మాట్లాడే అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదే సమయంలో పశ్చిమాసియా పరిస్థితులపై చర్చకు అనుమతి ఇవ్వాలని కూడా కోరారు. అయితే మంత్రి ప్రసంగం కొనసాగుతుండగానే ప్రతిపక్ష సభ్యులు నిరసనగా సభ నుంచి వాక్‌అవుట్ చేశారు. దీంతో కొంతసేపు సభలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

**నడ్డా విమర్శలు**

ప్రతిపక్ష సభ్యుల వాక్‌అవుట్‌పై కేంద్ర మంత్రి జేపీ నడ్డా తీవ్రంగా స్పందించారు. విదేశాంగ మంత్రి కీలక ప్రకటన చేస్తున్న సమయంలో సభను వదిలి వెళ్లడం బాధ్యతారాహిత్య చర్య అని ఆయన విమర్శించారు. దేశానికి సంబంధించిన ముఖ్యమైన అంశాలపై చర్చ జరుగుతున్నప్పుడు ప్రతిపక్షాలు సహకరించాల్సిన అవసరం ఉందని నడ్డా అన్నారు. కానీ ప్రతిసారీ గందరగోళం సృష్టించి సభ నుంచి వెళ్లిపోవడం సరైన విధానం కాదని వ్యాఖ్యానించారు. పార్లమెంట్‌లో చర్చలు జరిగే సమయంలో మంత్రులు సమాధానాలు ఇస్తున్నప్పటికీ ప్రతిపక్షాలు తరచూ వాక్‌అవుట్ చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. ఇది ప్రజాస్వామ్యానికి మంచిది కాదని ఆయన అన్నారు.

**శాంతి కోసం భారత్ ప్రయత్నాలు**

పశ్చిమాసియా పరిస్థితులపై భారత్ సమతుల్య విధానాన్ని అనుసరిస్తోందని జైశంకర్ తెలిపారు. అన్ని దేశాలతో సానుకూల సంబంధాలను కొనసాగిస్తూ శాంతి స్థాపనకు కృషి చేస్తున్నామని చెప్పారు. భారతదేశం ఎప్పుడూ శాంతి, స్థిరత్వానికి ప్రాధాన్యత ఇస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రపంచ శాంతికి ముప్పు కలిగించే సంఘటనలపై భారత్ ఎప్పటికప్పుడు స్పందిస్తూ దౌత్యపరమైన చర్యలు తీసుకుంటుందని చెప్పారు. పశ్చిమాసియా ప్రాంతంలో పరిస్థితులు త్వరగా సాధారణ స్థితికి రావాలని భారత్ ఆశిస్తున్నట్లు జైశంకర్ పేర్కొన్నారు. ఆ ప్రాంతంలో శాంతి నెలకొంటే ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు కూడా లాభం చేకూరుతుందని ఆయన తెలిపారు. ఇకపై కూడా పరిస్థితులను నిశితంగా గమనిస్తూ భారత ప్రయోజనాలను కాపాడే చర్యలు కొనసాగిస్తామని విదేశాంగ మంత్రి స్పష్టం చేశారు.



# పెండింగ్ లో ఉన్న నూతన పెన్షన్ల మంజూరిలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం.....

- **సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వీరయ్య**

**వలిగొండ మార్చి 9(ప్రజాక్షేత్రం):**

రాష్ట్రంలో గత మూడు సంవత్సరాలుగా అనేకమంది వికలాంగులు, మరియు వృద్ధులు, వితంతువులు ఎదురుచూస్తున్న నూతన పెన్షన్ల మంజూరిలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వైఫల్యం చెందిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య విమర్శించారు సోమవారం రోజున వలిగొండ మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ సమావేశం వాకిటి వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్ తో కలిసి పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల్లో భాగంగా వికలాంగులకు 6000, వృద్ధులకు 4000 పెన్షన్ పెంచుతామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జహంగీర్ మాట్లాడుతూ నత్తనడకన కొనసాగుతున్న ధర్మారెడ్డిపల్లి కాలువ మరమ్మత్తు పనులను వెంటనే పూర్తి చేసి వచ్చే పంటకు రైతాంగానికి నీరునందించాలని డిమాండ్ చేశారు ప్రభుత్వం అధికారులు కాల్వ మరమ్మత్తు పనులను పూర్తి చేసేందుకు వెంటనే ఇరిగేషన్ జిల్లా మరియు డివిజన్ అధికారులు పరిశీలన చేయాలని డిమాండ్ చేశారు

ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్, కూర శ్రీనివాస్, కందడి సత్తిరెడ్డి,మండల కమిటీ సభ్యులు కొండే కిష్టయ్య, చీర్క శ్రీశైలం రెడ్డి ,కర్ణకంటి యాదయ్య, దుబ్బలింగం, కవిడే సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు ను ప్రారంభించిన సర్పంచ్

- **దేశ బోయిన బాలస్వామి యాదవ్**

**వలిగొండ మార్చి 9(ప్రజాక్షేత్రం):**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం రెడ్లరేపాక గ్రామంలో పహిల్వాన్ పూర్ మైయిన్ రోడ్డు నుండి పెద్దబావి వరకు మరియు రెడ్లరేపాక గ్రామం మర్లపహాడ్ లో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో సుమారుగా15 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు మంజూరు అయినది ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేశ బోయిన బాలస్వామి యాదవ్ ఉప సర్పంచ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి వార్డు మెంబర్ కందుల శివ,జువ్వగాని మధు, మొహమ్మద్ జాని బద్దం నరసింహ పొన్నం సాయి గౌడ్ గూడూరు కిషన్ రెడ్డి కారో బార్ కందుల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



# నిజాంపేట్‌లో ఘనంగా ఆదర్శ ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ 11వ వార్షికోత్సవ వేడుకలు

**కుత్బుల్లాపూర్ మార్చి 9 (ప్రజాక్షేత్రం):**

నిజాంపేట్ లోని ఆదర్శ ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 11వ వార్షికోత్సవ వేడుకలు మరియు అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని కిమ్స్ హాస్పిటల్ వైద్య బృందం ద్వారా సుమారు రూ.15 వేల విలువైన ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. అలాగే గ్రేస్ క్యాన్సర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.5 వేల విలువ గల క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి మహిళలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా మహిళల కోసం 'మిస్ నిజాంపేట్' అందాల పోటీలు నిర్వహించగా, విజేతలకు మొత్తం రూ.20 వేల నగదు బహుమతులు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆదర్శ ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపకులు చలసాని భారతి మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం, ఆత్మరక్షణ, ఆర్థిక స్వావలంబనపై అవగాహన కల్పించడమే తమ సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని ఆమె ఆకాంక్షించారు. మహిళల ఆత్మరక్షణ కోసం కరాటే కళ్యాణి కరాటే శిక్షణ అందించి, ఆత్మరక్షణ పద్ధతులపై అవగాహన కల్పించారు. మహిళల ఆరోగ్యం పట్ల అవగాహన పెంపొందించడం, వారికి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో చలసాని భారతి ఆదర్శ ఉమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షురాలు, గూడూరు శ్రీలత (జనరల్ సెక్రటరీ), పద్మకాంతి (జాయింట్ సెక్రటరీ), మరియు EC సభ్యులు సుజాత, నాగలక్ష్మి, ఫణి పాల్గొన్నారు.



# ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను విజ్ఞ పరిష్కరించాలి

- **అధికారంలో ఆదేశించిన జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**

**వికారాబాద్ మార్చి 09 (ప్రజాక్షేత్రం)**

జిల్లాలో ప్రజావాణి ద్వారా వచ్చిన ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. సోమవారము సమీకృత కార్యాలయాల సమావేశము హాలు నందు నిర్వహించిన ప్రజావాణికి 289 దరఖాస్తులు స్వీకరించారు. ప్రజావాణికి ప్రజలు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వస్తారని వారికీ సంబంధించిన సమస్యల వివరాలతో ఇచ్చిన దరకాస్తు ను పరిశీలించి సమస్యలు త్వరితగతిన పరిష్కారమయ్యేలా అధికారులు చొరవ చూపాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులు పరిష్కరించడం అధికారుల బాధ్యత అని అన్నారు. ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తును అధికారులు జాగ్రత్తగా చదివి,అందులో పేర్కొన్న సమస్యలను పూర్తిగా అర్థం చేసుకుని,అవసరమైన విచారణ జరిపి సరైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను నిర్ణీత కాలంలో పరిష్కరించి స్పష్టమైన నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీలు, ఆరోగ్య శాఖ,పంచాయతీ రాజ్,డి పి ఓ,అటవీ శాఖ, డీఆర్‌డీఏ, వ్యవసాయ శాఖ,ప్రణాళిక శాఖ, గనుల శాఖ, భూ సేకరణ వివిధ జిల్లా అధికారుల వద్ద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై పెండింగ్ ఫైల్స్ అన్నియు క్లియర్ చేయాలనీ అధికారులకు ఆదేశించారు. వారంలోపు అన్ని పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించి,గత వారం అందిన దరఖాస్తుల సంఖ్య, పరిష్కరించినవి,ఇంకా పెండింగ్‌లో ఉన్నవి పూర్తి వివరాలతో కూడిన సమగ్ర నివేదికను స్పష్టమైన నమూనాలో సమర్పించాలని ఆదేశించారు. అనంతరం 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్,గ్రామ పంచాయతీ,మండల, మున్సిపాలిటీ,జిల్లా స్థాయిలో రోజువారీ షెడ్యూల్ ప్రకారం ప్రజలు,ప్రజా ప్రతినిధులు కార్యక్రమాలను తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. ప్రతి రోజూ చేపట్టిన కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలు,వివరాలను కార్యక్రమం అనంతరం జిల్లా అధికారుల వాట్సాప్ గ్రూపులో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, రెవెన్యూ అదనపు కలెక్టర్ రాజేశ్వరి,జడ్.పి.సి. ఈ .ఓ ,సుదీర్,డి ఆర్ డి ఓ శ్రీనివాస్ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు.

**వనపర్తి,మార్చి 9 (ప్రజాక్షేత్రం):**

మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సోమవారం ఉపవాస దీక్ష చేస్తున్న ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. జిల్లా కేంద్రంలోని తన నివాసంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, ముస్లింలు కఠిన ఉపవాస దీక్ష చేస్తున్నారని గుర్తు చేశారు. ఈ సంవత్సరం ఉగాది, రంజాన్ పండుగలు వరుసగా రావడం శుభ సూచకమని, ఇది ప్రజల్లో ఐక్యమత్యం, సోదర భావాన్ని పెంపొందిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కూతురు డాక్టర్ ప్రత్యూష జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, పట్టణ అధ్యక్షులు రమేష్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పరంజ్యోతి, బాలపీరు, గులాం ఖాదర్ ఖాన్, నాగన్న యాదవ్, బండారు కృష్ణ, పలువురు నాయకులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు



# తెలంగాణలో భారీ సింథటిక్ డ్రగ్స్ రాకెట్ బట్టబయలు

**వికారాబాద్ మార్చి 09(ప్రజాక్షేత్రం):**

తెలంగాణలో భారీ సింథటిక్ డ్రగ్స్ రాకెట్‌ను పోలీసులు వెలుగులోకి తెచ్చారు. షాద్‌నగర్‌లో రహస్యంగా మెఫెడ్రోన్ డ్రగ్ తయారీ చేస్తున్న గ్యాంగ్ కార్యకలాపాలను ఈగిల్ ఫోర్స్ దర్యాప్తులో గుర్తించారు. ఈ కేసులో సంచలన విషయాలు బయటపడటంతో పోలీసు శాఖ అప్రమత్తమైంది. దర్యాప్తులో భాగంగా ఎస్సార్ ఇన్నోవేషన్స్ అనే సంస్థ ద్వారా డ్రగ్స్ తయారీలో ఉపయోగించే నిషేధిత రసాయనాలను సరఫరా చేస్తున్నట్టు గుర్తించారు.ముఖ్యంగా మెఫెడ్రోన్‌తయారీలో ఉపయోగించే 2 బ్రోమో 4 మెథైల్ ప్రోపియోఫీనోన్ అనే రసాయనంతో పాటు, క్లోఫెడ్రోన్ తయారీలో ఉపయోగించే 3 క్లోరో 1 ఫెనైల్ 1 ప్రోపనోన్‌అనేకెమికల్‌స్‌నుసరఫరాచేసినట్లు పోలీసులు తెలిపారు.

ఈ వ్యవహారంలో ఎస్సార్ ఇన్నోవేషన్స్ డైరెక్టర్ షేక్ రఫీ కీలక పాత్ర పోషించినట్టు తెలిసింది. ఇండియా మార్ట్ ద్వారా రాజస్థాన్‌కు చెందిన నిందితులకు ఈ రసాయనాలను సరఫరా చేసినట్లు పోలీసులు గుర్తించారు. రాజస్థాన్‌కు చెందిన గ్యాంగ్ మూడు విడతల్లో దాదాపు 300 కిలోల రసాయనాలను కొనుగోలు చేసినట్లు సమాచారం. నిందితులు తప్పుడు కంపెనీ పేర్లతో కెమికల్స్ కొనుగోలు చేసి షాద్‌నగర్‌లో అద్దె గదిని తీసుకుని అక్కడే డ్రగ్స్ తయారీ చేస్తున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. తయారు చేసిన డ్రగ్స్‌ను తిరిగి రాజస్థాన్‌కు తరలించి విక్రయిస్తున్నట్టు పోలీసులు తెలిపారు. ఈ గ్యాంగ్‌కు రాజస్థాన్‌కు చెందిన గిరీష్‌థాపర్ అలియాస్ వీరేంద్ర స్వామి నాయకత్వం వహిస్తున్నాడు. నకిలీ పేర్లతో వ్యవహరిస్తూ డ్రగ్స్ తయారీకి అవసరమైన ముడి సరుకును సేకరించినట్లు పోలీసులు గుర్తించారు. గ్యాంగ్‌లో మనీష్ బిష్ణోయి, మనోజ్ మాథూర్, శిశుపాల్, సుమీత్, రాజు కీలక పాత్ర పోషించినట్టు తెలిసింది. ఈ కెమికల్స్ సరఫరాకు సంబంధించి లక్షల రూపాయల లావాదేవీలు జరిగినట్లు అధికారులు వెల్లడించారు. ఈగిల్ పోలీసుల సమాచారంతో రాజస్థాన్ పోలీసులు వీరేంద్ర స్వామి, మనీష్ బిష్ణోయిని అదుపులోకి తీసుకున్నారు. వారి విచారణలో షాద్‌నగర్‌లో నడుస్తున్న డ్రగ్ ల్యాబ్ విషయం బయటపడింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ నార్కోటిక్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితులపై NDPS చట్టంలోని సెక్షన్లు 21(C), 27A, 29, 30 కింద కేసు నమోదు చేశారు. పోలీసులు మరికొంతమంది నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు.



# గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వార్డు సభ్యులకు శిక్షణ

**వలిగొండ మార్చి 9(ప్రజాక్షేత్రం):**


భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వలిగొండ మండలంలో వార్డ్ సభ్యుల కోసం ఏర్పాటు చేసిన తొలి బ్యాచ్ శిక్షణా కార్యక్రమం ఈ రోజు ప్రారంభమైంది. ఈ శిక్షణా కార్యక్రమం ఐదు రోజుల పాటు కొనసాగి 2026 మార్చి 13 వరకు నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అధికారి జగన్నాధరావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. జలందర్ రెడ్డి, మండల పంచాయత్ అధికార వై. ప్రేమలత హాజరయ్యారు. మరియు సీనియర్ అసిస్టెంట్ కె. రాధాకుమార్, జూనియర్ అసిస్టెంట్ ఎం.డి. సమియుద్దీన్ పాల్గొన్నారు. శిక్షకులుగా వి. సైదిరెడ్డి, మహమ్మద్ అబ్దుల్ ఖదీర్, షేక్ హుస్సేన్ వి. నరేందర్ శిక్షణ అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, వార్డ్ సభ్యులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. వార్డ్ సభ్యులకు గ్రామ అభివృద్ధి, పంచాయతీ పరిపాలన, ప్రభుత్వ పథకాల అమలు వంటి అంశాలపై ఈ శిక్షణలో అవగాహన కల్పించనున్నట్లు అధికారులు తెలిపారు.



# యాదాద్రి భువనగిరి కలెక్టర్ కు మలిదశ ఉద్యమకారుల వినతి పత్రం

**వలిగొండ మార్చి 9(ప్రజాక్షేత్రం):**

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి గారికి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన ఉద్యమకారులను గుర్తించాలని మలిదశ ఉద్యమకారులు వినతిపత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటం చేసిన ఉద్యమకారులకు తగిన గుర్తింపు ఇవ్వాలని వారు కలెక్టర్ను కోరారు. ఈ కార్యక్రమంలో సంగిశెట్టి క్రిస్టఫర్, సంగిశెట్టి జనార్ధన్, గడ్డమీది పరశురాములు, కొత్తకొండ నరేందర్, మందడి రవీందర్ రెడ్డి, చిందం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# బీర్కూర్ సర్పంచ్ కు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

**కామారెడ్డి జిల్లా మార్చి 09 (ప్రజాక్షేత్రం):**

ఒక జర్నలిస్టుగా పనిచేస్తూ సర్పంచ్ గ ఎన్నిక బీర్కూర్ గ్రామ సర్పంచ్ ధర్మతేజకు బీర్కూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రామకోటి ఆధ్వర్యంలో సోమవారం రాత్రి ఘనంగా సన్మానించారు. జర్నలిస్ట్ గా పని చేస్తూ ప్రజాప్రతినిధిగా ఎదిగినందుకు బీర్కూర్ ప్రెస్ క్లబ్ ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని బీర్కూర్ ప్రెస్ క్లబ్ ఆకాంక్షించింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నరేష్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, సంయుక్త కార్యదర్శి గాజుల పండరి, కోశాధికారి శ్రీనివాస్. సలహాదారులు పాల్గొన్నారు.



## అరుణమ్మ అభివృద్ధికి సహకరిస్తుంది కానీ అడ్డుకోదు బంగ్ల లక్ష్మి కాంత్ రెడ్డి



**మక్తల్ మార్చి 9 (ప్రజాక్షేత్రం):**

కాంగ్రెస్ నాయకులూ కార్యకర్తలు నిద్రనుంచి మేల్కొని మాట్లాడండి, డీకే అరుణమ్మ జూరాల బ్రిడ్జి దగ్గర ఇరిగేషన్ నిధులతో నిర్మించే లో లేవల్ బ్రిడ్జిని నిర్మించడం వల్ల జూరాల డ్యామ్ లైఫ్ పెరుగుతుందని భారీ వాహనాలవల్ల డ్యామ్ కు రక్షణ కల్పించాలన్న ముందుచూపుతోటి మాత్రమే మాట్లాడినారు. ఆత్మకూర్ కొత్తపల్లి బ్రిడ్జిని కూడా నిర్మించండి మేము సహకరిస్తాము అని క్లియర్ గా మాట్లాడిన వీడియోను మల్లి ఒకసారి చూడండని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డ్ కాంగ్రెస్ నాయకులను ఉద్దేశించి మాట్లాడారు. రెండున్నర సంవత్సరాలుగా ఆత్మకూరు అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్న మంత్రి మీరు చేసిన అభివృద్ధి ఏంది అరుణమ్మ అడ్డుకున్నదేంది. వాకిటి శ్రీహరి గతంలో మీరు, మీ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు, గ్యారంటీలను తుంగలో తొక్కి ప్రజలలో తిరగడానికి మొఖం చాటేసిన మీరు, అరుణమ్మ మాటలను వక్రీకరించి కార్యకర్తలను రెచ్చగొట్టి ధర్నాలు చేస్తాననడం మీ విజ్ఞతకే వొదిలేస్తున్నాం. ధర్నాలు చేసే కాంగ్రెస్ నాయకులూ, కార్యకర్తలు ఆత్మకూర్ అభివృద్ధికి

1. మీ మంత్రి ఎన్ని నిధులు తెచ్చారు అనే దానిపైన ధర్నాచేయండి.
2. ఆత్మకూర్ రెవెన్యూ డివిజన్ ఏమైందని ధర్నా చేయండి
3. 50పడకల దవాఖాన ఏమైందని అడగండి
4. ట్యాంకుబండ్ అభివృద్ధి ఏమైందని నిలదీయండి
5. మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావు శివాలయం గుడి అభివృద్ధికి ఇస్తానన్న 36 లక్షల రూపాయాలేమైనవని ధర్నాచేయండి దానికి బీజేపీ మద్దతిస్తుంది.

అంతేకాని మంత్రి మెప్పుకోసమో, కాంగ్రెపార్టీ ఉనికి కోసమో ఆరాటపడకండి. హైదరాబాద్ ఎర్రమంజిల్ జలసౌధ్ మహబూబ్ నగర్ జిల్లా ఇరిగేషన్ ప్రాజెక్టులపై సమావేశంలో అధికారులపై మంత్రి వాకిటి శ్రీహరి దబాయింపు.

జూరాల డౌన్ స్ట్రీమ్ లో డ్యాం సేఫ్టీ కోసం ఇరిగేషన్ బ్రిడ్జి అవసరమనే వాస్తవాన్ని సమావేశంలో తేల్చి చెప్పిన ఇరిగేషన్ అధికారులు డ్యాం దగ్గర ఇప్పటికిప్పుడు సేఫ్టీ బ్రిడ్జి అవసరమని సమావేశంలో మంత్రుల ముందు కుండబద్దలు కొట్టినట్లు చెప్పిన ఇరిగేషన్ సి ఈ . ఇరిగేషన్ ఉన్నతాధికారి సమాధానాన్ని జీర్ణించుకోలేని మంత్రి వాకిటి, వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఇరిజేషన్ అధికారుల పై మంత్రి దబాయింపు. ఇరిగేషన్ ప్రాజెక్టుల పై అధికారులకన్న తనకే ఎక్కువ తెలిసినట్లు.. తప్పుదోవ పట్టించకండి సి అంటూ.. అక్కసు వెళ్లగక్కిన మంత్రి వాకిటి. శ్రీ నరేంద్రమోడి పాలనలో భారతావని ఎలా అభివృద్ధి చెందుతుందో ,కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ఎలా అధోగతి పాలైందో ప్రజలు అంతా గమనిస్తున్నారు.

## బి ఆర్ ఎస్ మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ జుబేర్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

**కామారెడ్డి జిల్లా మార్చి 09 (ప్రజాక్షేత్రం):**

కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలో రంజాన్ మాసం సందర్భంగా నిర్వహించిన ఇఫ్తార్ విందు ఇచ్చిన మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ జుబేర్. స్థానిక ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన ఈ ఇఫ్తార్ కార్యక్రమంలో ఆయన హాజరై ఉపవాస విరమించిన ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా షేక్ జుబేర్ మాట్లాడుతూ రంజాన్ మాసం సహనం, సౌభ్రాతృత్వం,దానధర్మాలను ప్రతీక అని పేర్కొన్నారు.అన్ని మతాల ప్రజలు ఐక్యంగా జీవించడం భారతీయ సంస్కృతికి ప్రత్యేకత అని అన్నారు. సమాజంలో శాంతి సౌహార్త వాతావరణం నెలకొల్పడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.ఇఫ్తార్ విందులో ముస్లిం మత పెద్దలు,పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నార్ల రత్నకుమార్, బి ఆర్ ఎస్ వి మాజీ రాష్ట్ర కార్యదర్శి ఎర్రవట్టి సాయిబాబా,మహమ్మద్ ఇషాక్, కోనాపూర్ సాయిలు,తదితరులు పాల్గొన్నారు. రంజాన్ పర్వదినం సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలియజేస్తూ కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య ముగిసింది.



## అయ్యప్ప మందిరానికి వైస్ చైర్ పర్సన్ రేణుక చిరు లక్ష రూపాయల విరాళం అందజేత

**సంగారెడ్డి మార్చి 9(ప్రజాక్షేత్రం):**

సదాశివపేట పట్టణంలోని శ్రీ అయ్యప్ప మందిర ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు మహిళ దినోత్సవ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ రేణుక చిరు (చిరంజీవి) పాల్గొనడం జరిగింది. ఆలయ అభివృద్ధి కొరకు ఒక లక్ష రూపాయలు(₹1,00,000) విరాళంగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వైస్ చైర్ పర్సన్ రేణుక చిరు మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా మందిరానికి ఎటువంటి మద్దతు కావాలన్న ముందుంటనని ఆలయ కమిటీకి హామీ ఇవ్వడం జరిగింది. దైవ సేవ చేయడంలో మనసుకు ప్రశాంతత లభిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు గోనే శంకర్, ఉపాధ్యక్షులు సుధాకర్,ట్రెజరర్ రాచన్న ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పార్టీ కోసం పనిచేసిన ప్రతివారికి సముచిత స్థానం.

- **ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి.**

**వనపర్తి,మార్చి9(ప్రజాక్షేత్రం):**

కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన ప్రతి నాయకుడు, కార్యకర్తకు తగిన స్థానం కల్పిస్తామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. సోమవారం శ్రీరంగాపురం మండల కమిటీ ఏర్పాటు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శివసేన రెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డితో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పార్టీ బలోపేతానికి భాగంగా ప్రస్తుతం బూత్ స్థాయి అధ్యక్షులను నియమిస్తున్నామని వారు తెలిపారు. బూత్ స్థాయి అధ్యక్షుడు, గ్రామ అధ్యక్షుడికి పూర్తి స్వేచ్ఛ ఉంటుందని, వారి బాధ్యతలు గ్రామ సర్పంచ్‌తో సమానంగా ఉంటాయని పేర్కొన్నారు. పార్టీని గ్రామ స్థాయిలో మరింత బలంగా నిలబెట్టడమే లక్ష్యంగా ఈ వ్యవస్థను తీసుకొచ్చినట్లు చెప్పారు. ప్రతి కమిటీలో 21 మంది సభ్యులు ఉంటారని తెలిపారు. పార్టీ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించే వారి మాటలు పట్టించుకోకుండా అలాంటి వారిని దూరం పెట్టడం మంచిదని సూచించారు. ఎక్కడ పార్టీ కార్యక్రమం జరిగినా స్థానిక నాయకులు, కార్యకర్తలు తప్పకుండా హాజరుకావాలని పిలుపునిచ్చారు. అందరూ ఏకమై ముందుకు సాగితే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని, ప్రతిపక్షాలకు తావు లేకుండా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కలిసి పని చేయాలని సూచించారు. ప్రస్తుతం ఎన్నుకోబోయే నాయకులు జూమ్ కాల్, వాట్సాప్ వంటి డిజిటల్ వేదికలపై అవగాహన పెంపొందించుకోవాలని కూడా సూచించారు. ఈ సందర్భంగా మండల కమిటీకి సంబంధించిన ఆశావాహుల పేర్లను నమోదు చేసుకున్నామని, త్వరలోనే మండల కమిటీని ప్రకటించనున్నట్లు తెలిపారు.



కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మద్దిలేటి ,జిల్లా మాజీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్,మండల అధ్యక్షుడు రాములు యాదవ్, పీసీసీ జనరల్ సెక్రటరీ నందిమల్ల యాదయ్య,ఓబీసీ జనరల్ సెక్రటరీ కోట్ల రవి,వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్,పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదుని రెడ్డి,మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షుడు వాకిటి ఆదిత్య,నాయకులు శ్రీహరి రాజు, బీరం రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### నాయి బ్రాహ్మణ కుటుంబం నుంచి ప్రొఫెసర్ స్థాయికి...

## వెంకట్ ప్రసాద్ ప్రస్థానం ఆదర్శం



**వనపర్తి,మార్చి 9 (ప్రజాక్షేత్రం):**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల పెబ్బేర్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఏ. వెంకట్ ప్రసాద్ అసోసియేట్ ప్రొఫెసర్ హోదా నుంచి ప్రొఫెసర్‌గా పదోన్నతి పొందిన సందర్భంగా సోమవారం పెబ్బేర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆయనను ఘనంగా సత్కరించారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. ఈశ్వరయ్య శాలువా కప్పి అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి. ఈశ్వరయ్య మాట్లాడుతూ... బీసీ ఉపకులమైన నాయి బ్రాహ్మణ (మంగలి) సమాజంలో జన్మించిన వెంకట్ ప్రసాద్ అనేక కష్టాలను ఎదుర్కొంటూ కింది స్థాయి ఉద్యోగం నుంచి ఉన్నత స్థాయికి ఎదిగిన తీరు ఆదర్శప్రాయమని కొనియాడారు. జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించి, అనంతరం జూనియర్ లెక్చరర్, డిగ్రీ లెక్చరర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, ఎఫ్ఏసీ ప్రిన్సిపాల్ హోదాల్లో సేవలందిస్తూ ఇప్పుడు ప్రొఫెసర్‌గా పదోన్నతి పొందడం ఆయన కృషి, పట్టుదల, సాధనకు నిదర్శనమన్నారు. వనపర్తి జిల్లాకే కాకుండా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకే గర్వకారణమైన వ్యక్తి వెంకట్ ప్రసాద్ అని అభినందించారు. వెంకట్ ప్రసాద్ మాట్లాడుతూ... ప్రొఫెసర్ హోదా సాధించడం తన జీవితంలో గొప్ప మైలురాయిగా భావిస్తున్నానని తెలిపారు. ఎప్పటికైనా ప్రొఫెసర్ కావాలన్న తన కోరిక నేటితో నెరవేరిందని ఆనందం వ్యక్తం చేశారు. తన ప్రయాణంలో సహకరించిన కాలేజీ ఎడ్యుకేషన్ కమిషనరేట్ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ. రామరాజు యాదవ్, డాక్టర్ కె. దామోదర్ రెడ్డి, డాక్టర్ జి. విష్ణుమూర్తి, డాక్టర్ పోతురాజు శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ బి.వెంకటయ్య, జూనియర్ అసిస్టెంట్ ఎం. వెంకటయ్య,నరసయ్య,అఫీజా బేగం తదితరులు పాల్గొన్నారు.



## సెయింట్ మేరీస్ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే

**సంగారెడ్డి మార్చి 9(ప్రజాక్షేత్రం):**

సదాశివపేటలోని సెయింట్ మేరీ పాఠశాలలో ఎల్కేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే జరిపారు . ఈ కార్యక్రమానికి పేరెంట్స్ అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. తల్లిదండ్రుల సమక్షంలో సర్టిఫికెట్ను విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫాదర్ రాబర్ట్ ఫాదర్ మనోజ్ కుమార్ పాల్గొన్నారు. కేజీ ఇన్చార్జి రోజి టీచర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. చిన్నారుల నృత్య కార్యక్రమాలు చక్కగా నిర్వహించారు. ఇలాంటి కార్యక్రమాన్ని జరిపినందుకు పేరెంట్స్ చాలా సంతోషించారు పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో హై స్కూల్ ఉపాధ్యాయులు ప్రీ ప్రైమరీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## డ్రగ్స్‌పై పోలీసుల గట్టిపోరాటం... 300 మంది విద్యార్థులకు అవగాహన

- **యువతను కాపాడే మిషన్...దుండిగల్‌లో డ్రగ్స్‌పై అవేర్‌నెస్ వార్!**
- **ప్రజా పాలన–ప్రగతి ప్రణాళికలో భాగంగా దుండిగల్‌లో అవేర్‌నెస్ ప్రోగ్రామ్**



**కుత్బుల్లాపూర్ మార్చి 9 (ప్రజాక్షేత్రం):**

దుండిగల్ తెలంగాణ ప్రభుత్వ ఫ్లాగ్‌షిప్ కార్యక్రమమైన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో యాంటీ డ్రగ్స్ అవేర్‌నెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎంఎల్ఆర్ ఎటిఎం కాలేజ్‌లో దుండిగల్ ఎస్‌హెచ్ఓ సతీష్ అధ్యక్షతన జరిగింది. సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో డ్రగ్స్‌కు బానిస కావడం వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక నష్టాల గురించి విద్యార్థులకు పోలీస్ అధికారులు అవగాహన కల్పించారు. డ్రగ్స్ వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని పేర్కొంటూ, విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి చదువులపై దృష్టి పెట్టాలని పోలీసులు సూచించారు. సమాజంలో డ్రగ్స్ వ్యతిరేకంగా అవగాహన పెంచడంలో విద్యార్థుల పాత్ర కూడా ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంఎల్ఆర్ ఎటిఎం కాలేజ్ యాజమాన్యం కూడా పూర్తి సహకారం అందించింది. పోలీస్ డిపార్ట్‌మెంట్ నుంచి యాంటీ డ్రగ్స్ అవేర్‌నెస్ మరియు సైబర్ క్రైమ్ అంశాలపై విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ అవకాశాలు కల్పిస్తే మరింత ఉపయోగకరంగా ఉంటుందని కాలేజ్ ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. ఇలాంటిఅవగాహనకార్యక్రమాలుయువతను చెడు అలవాట్ల నుంచి దూరంగా ఉంచి, బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడంలో సహాయపడతాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ సీఐ సతీష్,ఎస్సై రంజిత్ రెడ్డి పోలీస్ సిబ్బంది మరియు కాలేజీ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



## బీరంగూడ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గా అదెల్లి రవీందర్



**సంగారెడ్డి మార్చి 9(ప్రజాక్షేత్రం):**

బీరంగూడ గ్రామ అభివృద్ధి నూతన కమిటీ ని గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈరోజు బీరంగూడ కమ్యూనిటీ భవనంలో జరిగిన గ్రామ ప్రజల సమావేశం లో గ్రామ ప్రజలంతా గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గా అదెల్లి రవీందర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధక్షలుగా పిర్జపతి సత్యనారాయణ నక్కల కిష్టయ్య ప్రధాన కార్యదర్శి గా చిన్న వీరేష్ కోశాధికారిగా బంటు శివ కార్యదర్శి గా బంటు రమేష్ దండు జ్ఞానేశ్వర్ కార్యవర్గ సభ్యులు గా బంటు ప్రవీణ్ పెద్దవీరేష్ సారా నరేష్ i.జ్ఞానేశ్వర్ ఆగమయ్య సతీష్ గౌడ్ మహేష్ ఎడ్ల అశోక్ ఎన్నికైన్నారు. ఈసందర్భంగా అదెల్లి రవీందర్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు పెద్దలు నమ్మకంతో అధ్యక్షులు గా ఎన్నుకుంనందుకు పేరు పేరున ధన్యవాదములు తెలుపుతూ గ్రామ అబువృద్ధికి కృషిచేస్తానని అందరి సహకారంతో ముందుకు వెళ్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ కౌన్సిలర్ ఎడ్ల రమేష్ ప్రకాష్ రెడ్డి ఇంద్రేషం ప్రకాష్ సత్యనారాయణ చిన్న వీరేశం మాకం మల్లేష్ నక్కల కిష్టయ్య గండయ్య బిక్షపతి మొదలగు పెద్ద ఎత్తున వారు పాల్గొన్నారు.







## మైసమ్మగూడలో వరల్డ్ కప్ విజయం సంబరాలు

- **ఉద్రిక్తం–పోలీసులపై రాళ్ల దాడి, కేసు నమోదు**
- **మైసమ్మగూడలో వరల్డ్ కప్ సంబరాలు ఉద్రిక్తం – పోలీసులపై రాళ్ల దాడి**

**కుత్బుల్లాపూర్ మార్చి 9 (ప్రజాక్షేత్రం):**

పెట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధి మైసమ్మగూడలో భారత్ వరల్డ్ కప్ క్రికెట్ విజయం అనంతరం జరిగిన సంబరాలు ఉద్రిక్తతకు దారితీశాయి. ఆదివారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో భారత్ విజయం సాధించిన నేపథ్యంలో సుమారు 7 వేల నుండి 8 వేల మంది యువకులు రోడ్లపైకి వచ్చి భారీగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా అక్కడి నుంచి వెళ్తున్న ఒక డీసీఎం వాహనాన్ని ఆపి దానిపై ఎక్కి నృత్యాలు చేస్తూ రోడ్డుపై వెళ్లే ఇతర వాహనాలను అడ్డుకోవడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని గుంపును చెదరగొట్టే ప్రయత్నం చేశారు. అయితే పోలీసులు వారిని అక్కడి నుంచి పంపించే క్రమంలో కొంతమంది యువకులు పోలీసులపై రాళ్లు రువ్వినట్లు సమాచారం. దీంతో అక్కడ పరిస్థితి కొంతసేపు ఉద్రిక్తంగా మారింది. పోలీసులు గుంపును చెదరగొట్టడంతో యువకులు సమీపంలోని హాస్టళ్లలోకి పరుగులు తీశారు. సీఐ విజయవర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం ఒక హాస్టల్ మహిళా వార్డెన్‌తో కొంతమంది యువకులు అసభ్యంగా ప్రవర్తించి దుర్భాషలాడినట్లు ఆరోపణలు వచ్చాయి. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు ఆ హాస్టల్‌లోకి వెళ్లి సంబంధిత యువకులను అదుపులోకి తీసుకున్నారు .ఈ ఘటనపై సంబంధిత యువకులపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## చీరాలలో పీజీఆర్ఎస్‌లో కలెక్టర్‌కు వైఎస్సార్‌సీపీ నేతల వినతి

**చీరాల,మార్చి 9 (ప్రజాక్షేత్రం):**

చీరాల మున్సిపల్ కార్యాలయంలో సోమవారం బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో చీరాల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వినతి పత్రం సమర్పించారు. చీరాల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ బాబు ఆదేశాల మేరకు పట్టణ పార్టీ అధ్యక్షుడు యాతం మేరీ బాబు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. చీరాల పట్టణంలోని గడియార స్తంభం సెంటర్ వద్ద ఉన్న డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంస్య విగ్రహ ప్రాంగణం చుట్టూ ఇతర పార్టీలకు చెందిన ఫ్లెక్సీలు ఏర్పాటు చేసినట్లు పేర్కొంటూ వాటిని తొలగించాలని కోరారు. ఈ సందర్భంగా స్పందించిన జిల్లా కలెక్టర్ అక్కడ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను వెంటనే తొలగించాలని చీరాల డీఎస్పీకి ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్, 13వ వార్డు కౌన్సిలర్ బొనిగల జైసాన్ బాబు, బాపట్ల జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షుడు మరియు 17వ వార్డు కౌన్సిలర్ చీమకుర్తి బాలకృష్ణ, జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ ఉపాధ్యక్షుడు కోడూరి ప్రసాద్ రెడ్డి, జిల్లా విద్యార్థి విభాగ ఉపాధ్యక్షుడు గోశాల అశోక్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



## సోంపల్లి పంచాయతీ లో శానిటేషన్ అవేర్నెస్ ప్రోగ్రాం

**బూర్గంపాడు మార్చి 09(ప్రజాక్షేత్రం):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,బూర్గంపాడు మండలం, సోంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ప్రజాపాలనప్రగతి ప్రణాళికలో భాగంగా శానిటేషన్ అవేర్నెస్ ప్రోగ్రాం సోంపల్లి గ్రామ పంచాయతీలో నిర్వహించడం జరిగింది.ఈ ప్రోగ్రాంలో సోంపల్లి గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ శ్రీమతి పండగ సౌజన్య తడి చెత్త పొడి చెత్త వేరుచేసి గ్రామ పంచాయతీ సిబ్బందికి ఇచ్చే విధానాన్ని గ్రామ ప్రజలకు వివరించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పండగ వెంకటేశ్వర్లు ( చెన్నం ) మరియు గ్రామ ప్రజలు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.








# ప్రణీత్ ఆంటీలియాలో ఉద్రిక్తత...హైడ్రా కూల్చిన ప్రహరీ గోడ

- **హైడ్రా చర్యలపై ప్రణీత్ ఆంటీలియా వాసుల నిరసన**

**కుత్బుల్లాపూర్,మార్చి 9 (ప్రజాక్షేత్రం):**

బాచుపల్లి ప్రాంతంలో ఉన్న ప్రణీత్ ఆంటీలియా గ్రేటెడ్ కమ్యూనిటీ వాసులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ పరిధిలో నివసిస్తూ క్రమం తప్పకుండా పన్నులు చెల్లిస్తున్న తమ కమ్యూనిటీ ప్రహరీ గోడను ఈరోజు హైడ్రా అధికారులు వచ్చి కూల్చివేయడం బాధాకరమని కాలనీవాసులు తెలిపారు. కమ్యూనిటీ లోపల నుంచి ORR ఎగ్జిట్-4 వరకు దారి ఏర్పాటు చేయాల్సి ఉందని చెబుతూ హైడ్రా అధికారులు ప్రహరీ గోడను కూల్చివేశారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై శనివారం రోజున హైడ్రా అధికారులు కమ్యూనిటీ వాసులకు నోటీసులు అందజేసినట్లు వారు తెలిపారు. అయితే నోటీసులకు స్పందిస్తూ తాము లాయర్ ద్వారా హైడ్రా అధికారులకు రిప్లై ఇచ్చేలోపే, ఈరోజు ఉదయం హైడ్రా అధికారులు వచ్చి ప్రహరీ గోడను కూల్చివేశారని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రణీత్ ఆంటీలియా గ్రేటెడ్ కమ్యూనిటీ వాసులు రోడ్డుపైకి వచ్చి నిరసన వ్యక్తం చేశారు. ముందస్తు చర్చలు లేకుండా ఇలాంటి చర్యలు తీసుకోవడం సరైంది కాదని, తమ సమస్యకు అధికారులు తక్షణ పరిష్కారం చూపాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు మరియు కాలనీవాసుల మధ్య ఈ వివాదం ఎలా పరిష్కారం అవుతుందో చూడాల్సి ఉంది.భారీ సంఖ్యలో హైడ్రా అధికారులు మరియు పోలీసులను మోహరించారు.








## ప్రజావాణి ఫిర్యాదులకు తక్షణ పరిష్కారం.

**వనపర్తి,మార్చి 9 (ప్రజాక్షేత్రం):**

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన ఫిర్యాదులు, అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్య నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జడ్పీ సీఈఓ యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం హాజరై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం అధికారుల బాధ్యత అని తెలిపారు. కార్యక్రమంలో మొత్తం 35 దరఖాస్తులు అందినట్లు చెప్పారు. వచ్చిన ఫిర్యాదులను సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న అర్జీలను కూడా సమీక్షించి త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి, జిల్లా మంత్రి సమీక్షలో ప్రజావాణి నుంచి వచ్చిన పెండింగ్ దరఖాస్తులను వారంలోపే పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులకు ఆదేశాలు ఉన్నాయని వెల్లడించారు. అలాగే ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల కార్యక్రమంలో పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కార్యాలయాల్లో ఫైళ్లను సక్రమంగా నిర్వహిస్తూ పెండింగ్ ఫైళ్లను త్వరితగతిన పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చలో గన్ పార్కు మిలియన్ మార్చ్ ను విజయవంతం చేయండి

- **యాలాల మహేశ్వర్ రెడ్డి**

**చేవెళ్ల మార్చి 9(ప్రజాక్షేత్రం):**

ఉద్యమకారుల ఫోరం చేవెళ్ల పార్లమెంట్ నియోజక వర్గం ఇంచార్జి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా చైర్మన్ యలాల మహేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ పిలుపు మేరకు ఈ నెల 10వ తేదీ ఉదయం 10 గంటలకు తెలంగాణ అమరవీరుల బలిదానాలను, ఉద్యమకారుల ఉద్యమాలను వృథా కానివ్వం అనే నినాదంతో హైదరాబాద్‌లోని గన్ పార్క్ వద్ద చలో గన్ పార్కు మిలియన్ మార్చ్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొని మిలియన్ మార్చ్‌ను విజయవంతం చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఉద్యమ మహిళలకు మధ్యాహ్నం 1 గంటలకు హైదరాబాద్ నాంపల్లిలోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం సభా మందిరంలో ఘన సన్మానం కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.



ఈ కార్యక్రమంలో ఉద్యమ మహిళా మణులు అందరూ పాల్గొని సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఈ కార్యక్రమంలో నాయకులు అందరూ పాల్గొని విజయవంతం చేయగలరని మనవి చేశారు.



## కొంపల్లి–దూలపల్లిలో నామమాత్రపు కూల్చివేతలు... టౌన్ ప్లానింగ్ పై స్థానికుల ఆగ్రహం

- **చిన్న షెడ్లపై ప్రతాపం...భారీ అక్రమ నిర్మాణాలపై మౌనం?**
- **కూల్చామా అన్నట్టే కూల్చివేతలు...అధికారుల తీరుపై అనుమానాలు?**

**కుత్బుల్లాపూర్,మార్చి 9 (ప్రజాక్షేత్రం):**

కొంపల్లి సర్కిల్ పరిధిలోని కొంపల్లి మరియు దూలపల్లి ప్రాంతాల్లో సోమవారం టౌన్ ప్లానింగ్ అధికారులు చేపట్టిన కూల్చివేతలపై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కొంపల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు అధికారులు కొన్ని అక్రమ నిర్మాణాలపై చర్యలు చేపట్టినప్పటికీ, అవి కేవలం నామమాత్రపు కూల్చివేతలుగా మాత్రమే మిగిలిపోయాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. స్థానికుల కథనం ప్రకారం, కళ్లముందే భారీగా జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై అధికారులు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోకుండా, చిన్న చిన్న షెడ్లను మాత్రమే కూల్చి వెళ్లిపోయారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ తరహా నామమాత్రపు కూల్చివేతల వల్ల అక్రమ నిర్మాణాలు ఎలా ఆగుతాయని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రత్యేకంగా దూలపల్లి న్యూ స్టీల్ సిటీ ప్రాంతంలో భారీ షెడ్డు నిర్మాణం జరుగుతున్నప్పటికీ, టౌన్ ప్లానింగ్ అధికారులు దానిపై చర్యలు తీసుకోకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. అంత పెద్ద నిర్మాణానికి ఎలాంటి అనుమతులు ఉన్నాయా? సెట్‌బ్యాక్‌లు లేకుండా నిర్మాణం ఎలా చేపట్టారు? అనుమతులు ఉంటే ఎలా మంజూరు అయ్యాయి? అనే ప్రశ్నలు స్థానికుల్లో ఉత్కంఠను రేకెత్తిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు నిజంగా అక్రమంగా ఉన్న నిర్మాణాలపై దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. పెద్ద నిర్మాణాలను వదిలేసి చిన్న షెడ్లపై మాత్రమే ప్రతాపం చూపించడం సరికాదని వారు అభిప్రాయపడుతున్నారు. అక్రమ నిర్మాణాలపై సమగ్రంగా చర్యలు తీసుకుంటేనే సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని స్థానికులు పేర్కొంటున్నారు.








# కుత్బుల్లాపూర్ జోన్ లో అక్రమ నిర్మాణాల హడావిడి...ప్రజావాణిలో బయటపడ్డ నిజాలు

- **టౌన్ ప్లానింగ్ పై ప్రజల గళం...ఒక్కరోజే 30 ఫిర్యాదులు**
- **టౌన్ ప్లానింగ్ విభాగం నిద్రలోనా?**
- **అక్రమ నిర్మాణాల 'హాట్‌స్పాట్' కుత్బుల్లాపూర్ జోన్?**

**కుత్బుల్లాపూర్,మార్చి 9 (ప్రజాక్షేత్రం):**

చింతల్‌లోని కుత్బుల్లాపూర్ జోనల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ విభాగానికి పెద్ద సంఖ్యలో ఫిర్యాదులు రావడం చర్చనీయాంశంగా మారింది. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం 30 ఫిర్యాదులు టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించినవే కావడం స్థానికంగా ఆశ్చర్యానికి గురిచేసింది. కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలో ఇటీవల అక్రమ నిర్మాణాలు పెరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టడం, సెట్‌బ్యాక్ నిబంధనలు పాటించకపోవడం, నివాస ప్రాంతాల్లో వాణిజ్య నిర్మాణాలు పెరగడం వంటి అంశాలపై ప్రజలు అధికారుల దృష్టికి ఫిర్యాదులు తీసుకువచ్చారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను అధికారులు స్వీకరించి, వాటిపై విచారణ చేసి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు అధికారులను కోరారు. కుత్బుల్లాపూర్ జోన్‌లో అక్రమ నిర్మాణాల సమస్యపై అధికారులు త్వరితగతిన స్పందించి చర్యలు తీసుకుంటారా అనే దానిపై స్థానికుల్లో ఆసక్తి నెలకొంది.



# నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాపులు

**బూర్గంపాడు మార్చి 09 (ప్రజాక్షేత్రం):**

బూర్గంపాడు మండలంలో నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాపులు నడుపుతూ ఏరులై పారుతున్న మద్యం బెల్ట్ షాపులు దందాను అరికట్టాలని కోరుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన బిజెపి నాయకులు. బూర్గంపాడు మండలంలో ఆగని మద్యం దోపిడీ బెల్ట్ షాపులు ఎంఆర్పి పైన 40 నుంచి 50 రూపాయలు వసూలు చేస్తున్నారు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అదనపు వస్తువులకు పాల్పడుతూ సామాన్యుల జేబులకు చిల్లు పెడుతున్నారు. ఆప్కారి శాఖ అధికారులు పర్యవేక్షించాల్సి ఉన్నవారు సిండికేట్ నిర్వహణతో కుమ్మక్కయ్యారనేది ఆరోపణలు వెల్లివెత్తుతున్నాయి.మండల వ్యాప్తంగా 17 గ్రామ పంచాయతీల్లో బెల్టు దుకాణాలు పుట్టగొడుగుల్లా వెలిసాయి లైసెన్స్ పొందిన దుకాణాల్లో విక్రయాలు జరగాల్సి ఉండగా షాపుల నిర్వాహకులు ఏకమై గ్రామాల్లోని కిరణా షాపులు హోటళ్లకు యదేచ్ఛగా మద్యాన్ని సరఫరా చేస్తున్నారు షాపుల్లో మద్యం లేదని కృత్రిమ కొరత సృష్టిస్తూ అధిక లాభాల కోసం అక్రమ కేంద్రాలకు తరలిస్తుండటం గమనార్హం ప్రతి గ్రామంలో వందల్లో బెల్ట్ షాపులు నడుస్తున్నాయంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు మండలంలో బహిరంగంగానే ఇంత భారీ ఎత్తున అక్రమ మద్యం విక్రయాలు జరుగుతున్న స్థానిక ఎక్సైజ్ సీఏ ఎస్సైలు అటువైపు కన్నెత్తి చూడకపోవడం బాధాకర విషయం ఈ మద్యం మ్యాపియా పై ఉక్కు పాదం మోపాలని కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే సందర్భంగా ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు చుక్కపల్లి బాలాజీ,బానోత్ వెంకటేష్,శరత్ బాబు పాల్గొన్నారు.

# బీర్కూర్ పీహెచ్‌సీలో ఆరోగ్య శిబిరం ప్రారంభించిన సర్పంచ్ ధర్మ తేజ

**కామారెడ్డి జిల్లా మార్చి09 (ప్రజాక్షేత్రం):**

కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలో బీర్కూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ఆరోగ్య శిబిరాన్ని స్థానిక సర్పంచ్ ధర్మ తేజ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.ఈ శిబిరంలో మొత్తం 229 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు పంపిణీ చేశారు. అలాగే ఆరోగ్య సమస్యలు ఉన్న 25 మంది రోగులను బాన్‌స్వాడ, కామారెడ్డి, నిజామాబాద్ ఆసుపత్రులకు రిఫర్ చేశారు. అదనంగా 39 మంది రోగులకు ల్యాబ్ పరీక్షలు నిర్వహించారు.ఈ శిబిరం ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి రావడం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.




# ప్రజా క్షేత్రం కథనంతో కదిలిన అధికారులు...ఎక్స్‌రే సేవలు పునరుద్ధరణ

- **స్కానింగ్ ప్రింట్ సమస్యపై గర్భిణీల ఆవేదన**
- **ఎక్స్‌రే సరి... స్కానింగ్ ప్రింట్ లేదు**

**కుషాయిగూడ,మార్చి 9(ప్రజాక్షేత్రం):**

కుషాయిగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎక్స్‌రే యంత్రం పని చేయడం లేదని ఫిబ్రవరి 10న ప్రజా క్షేత్రంలో ప్రచురితమైన కథనానికి సంబంధిత అధికారులు స్పందించారు. వెంటనే సాంకేతిక సిబ్బందిని పిలిపించి ఎక్స్‌రే యంత్రాన్ని మరమ్మతులు చేయించారు. ప్రస్తుతం ఎక్స్‌రే సేవలు మళ్లీ అందుబాటులోకి రావడంతో రోగులకు ఉపశమనం కలిగింది. స్థానికులు కూడా సమస్యను త్వరగా పరిష్కరించినందుకు అధికారులను అభినందిస్తున్నారు. అయితే ఆసుపత్రిలో మరో సమస్య గర్భిణీ స్త్రీలను ఇబ్బందులకు గురి చేస్తోంది. ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నప్పటికీ, స్కానింగ్ చేసిన తర్వాత బిడ్డ యొక్క ఫోటో లేదా


అధికారుల నిర్లక్ష్యం.. కుషాయిగూడ పీహెచ్‌సీలో ఆరు నెలలుగా ఎక్స్‌రే మూగబోయింది


- కుషాయిగూడ పీహెచ్‌సీలో 'ఎక్స్‌రే' కష్టాలు!
- ఆరు నెలలుగా మూలకు పడ్డ యంత్రం.. పట్టించుకోని అధికారులు
- ప్రైవేట్‌కు వెళ్తేనే స్కానింగ్.. పేద రోగులపై అదనపు భారం

కుషాయిగూడ,ఫిబ్రవరి 10(ప్రజాక్షేత్రం)

పేదవాడికి పెన్నిధిగా ఉండాల్సిన ప్రభుత్వ వైద్యం కుషాయిగూడలో కుంటుపడుతోంది. ఇక్కడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) లో గత ఆరు నెలలుగా ఎక్స్‌రే యంత్రం మొరాయించడంతో రోగుల కష్టాలు వర్ణనాతీతంగా మారాయి. సాంకేతిక లోపంతో నిలిచిపోయిన ఈ యంత్రానికి మరమ్మతులు చేయించడంలో ఉన్నతాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో సామాన్య ప్రజలు ఆర్థికంగా చితికిపోతున్నారు. రోజూ వందలాది మంది రాక.. కుషాయిగూడ పీహెచ్‌సీ కేవలం స్థానికులకే కాకుండా చుట్టుపక్కల ఉన్న డాక్టర్ ఏఎస్ రావు నగర్, జమ్మిగడ్డ, చర్లపల్లి, కాప్రా, దమ్మాయిగూడ, చక్రిపురం, నాగారం వంటి ప్రాంతాలకు ప్రధాన వైద్య కేంద్రంగా ఉంది. ప్రతిరోజూ ఇక్కడికి 200 నుంచి 300 మంది రోగులు వివిధ రకాల చికిత్సల కోసం వస్తుంటారు. ప్రమాదాలకు గురైన వారు, ఎముకలు విరిగిన వారు, శ్వాసకోశ ఇబ్బందులతో బాధపడేవారికి ఎక్స్‌రే అత్యవసరం. అయితే యంత్రం పని చేయకపోవడంతో డాక్టర్లు ఎక్స్‌రే రాసిచ్చినా, తప్పనిసరి పరిస్థితుల్లో రోగులు ప్రైవేట్ డయాగ్నస్టిక్ సెంటర్ల బాట పట్టాల్సి వస్తోంది. ప్రైవేట్‌లో దోపిడీ..ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా అందాల్సిన ఎక్స్‌రే సేవలు అందకపోవడంతో బయట రూ. 500 నుంచి రూ. 1000 వరకు వసూలు చేస్తున్నారు. రెక్కాడితే గాని డొక్కాడని కూలీలు, మధ్యతరగతి ప్రజలు ఈ అదనపు భారాన్ని మోయలేక సతమతమవుతున్నారు. సర్కారు దవాఖానాకు వచ్చేదే పైసలు లేక.. ఇక్కడ మెషిన్ పని చేయకపోతే బయట ఇన్ని పైసలు ఎక్కడి నుంచి తేవాలి? అని రోగులు కన్నీరు మున్నీరు పెడుతున్నారు. ఫైళ్లలోనే మరమ్మతులు! యంత్రం పాడైన విషయంపై ఆసుపత్రి సిబ్బంది పలుమార్లు ఉన్నతాధికారులకు, వైద్య ఆరోగ్య శాఖకు నివేదికలు పంపినట్లు తెలుస్తోంది. అయినప్పటికీ నిధుల కొరత సాకుతోనో లేదా అధికారుల అలసత్వం వల్లే మరమ్మతులు జరగడం లేదని విమర్శలు వస్తున్నాయి. కేవలం ఒక చిన్న రిపేర్ లేదా కొత్త యంత్రం ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం చూపుతున్న జాప్యం పేదల ప్రాణాలతో చెలగాటమాడటమేనని సామాజిక కార్యకర్తలు మండిపడుతున్నారు. తక్షణమే స్పందించాలి..కుషాయిగూడ పీహెచ్‌సీలో ఎక్స్‌రే సేవలను యుద్ధప్రతిపాదికన పునరుద్ధరించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ప్రజా సంఘాలతో కలిసి ఆందోళన చేపడతామని హెచ్చరిస్తున్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంటనే స్పందించి ఈ సమస్యకు పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

వివరాలు ఉండే పేపర్ ప్రింట్ అందించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా స్కానింగ్ తర్వాత బిడ్డ పరిస్థితి ఎలా ఉందో తెలుసుకునేందుకు ప్రింట్ ఇవ్వాల్సి ఉంటుందని, కానీ ఇక్కడ ఆ సౌకర్యం లేకపోవడంతో గర్భిణీలు నిరాశ చెందుతున్నారు. కొంతమంది గర్భిణీలు ప్రైవేట్ స్కాన్ సెంటర్లకు వెళ్లి ప్రింట్లు తీసుకోవాల్సి వస్తోందని, దాంతో అదనపు ఖర్చు పడుతోందని చెబుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో స్కానింగ్ యంత్రానికి సంబంధించిన ప్రింటర్ లేదా పేపర్ సౌకర్యాన్ని వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని గర్భిణీ స్త్రీలు, స్థానికులు కోరుతున్నారు. అధికారులు కూడా ఈ సమస్యను పరిశీలించి త్వరగా పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



# ఐటిడిఏ కాంప్లెక్స్ దుకాణాల అన్యాక్రాంతం పై విచారణ జరిపించాలి

- **అక్రమ వసూళ్లపై చర్యలు తీసుకోవాలి**
- **ఐ టి డి ఏ ఏపీఓకు సామాజిక సేవకులు కర్నే బాబురావు వినతి**

**పినపాక మార్చి 09 (ప్రజాక్షేత్రం):**

మణుగూరు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ లోని ఐటిడిఏ షాపింగ్ కాంప్లెక్స్ లో గిరిజనులకు కేటాయించిన వ్యాపార దుకాణాలను అన్యాక్రాంతం మవుతున్నాయని, దుకాణాలను గిరిజనుల నుండి దక్కించుకున్న కొందరు గిరిజనే తరులు వ్యాపారం వ్యాపారాలు సాగించడంతోపాటు, చిరు వ్యాపారులనుండి రోజువారీగా అక్రమ వసూళ్లు జరుగుతున్నాయని, అధికారులు వెంటనే తక్షణ చర్యలు తీసుకోవాలని సామాజిక సేవకులు కర్నే బాబురావు సోమవారం ఐ టి డి ఏ ఏ పీ ఓ డేవిడ్ రాజుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాబురావు విలేకరులతో మాట్లాడుతూ,మణుగూరు పట్టణంలో గిరిజనుల స్వయం ఉపాధి అభివృద్ధి కోసం నిర్మించిన ఐటిడిఏ కాంప్లెక్స్ ప్రస్తుతం అసలు ఉద్దేశానికి విరుద్ధంగా ఉపయోగించబడుతోందని తెలిపారు. కాంప్లెక్స్‌లోని దుకాణాల్లో ఒకటి రెండు మినహా మిగతావి గిరిజనేతరుల ఆధీనంలో ఉండటం వల్ల నిజమైన గిరిజనులకు అన్యాయం జరుగుతోందని పేర్కొన్నారు. అంతేకాకుండా షాపుల ముందు తోపుడు బండ్లపై వ్యాపారం చేస్తున్న చిన్నచిన్న వ్యాపారుల వద్ద నుండి వారు నెలకు రూ.3,000 నుంచి రూ.4,000 వరకు అక్రమంగా వసూలు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయని చెప్పారు. కొందరు గిరిజనులు తమకు కేటాయించిన దుకాణాలను గిరిజనేతరులకు అద్దెకిస్తూ నెలవారీగా కిరాయిలు పొందుతున్నారన్నారు. ఈ సమస్యపై మణుగూరు మున్సిపాలిటీ కమిషనర్‌కు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. దీంతో అక్రమ వసూళ్లు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఐ టి డి ఏ అధికారులు సమగ్రంగా పరిశీలించి తక్షణ విచారణ జరిపించి, అక్రమ వసూళ్లు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే ఐటిడిఏ కాంప్లెక్స్‌లోని దుకాణాలను నిజమైన గిరిజనులకు మాత్రమే కేటాయించి వారి హక్కులను పరిరక్షించాలని కర్నే బాబురావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. లేనిచో విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తానని పేర్కొన్నారు.

# 60 ఫీట్ల రోడ్డు కబ్జా...బాత్రూమ్, మెట్లు నిర్మాణం...

- **రోడ్డుపై అక్రమ కట్టడాలు... కాలనీవాసులకు ఇబ్బందులు**

**శంకర్ పల్లి, మార్చి 09(ప్రజాక్షేత్రం):**

శంకర్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు శ్రీరామ్ నగర్ కాలనీలో రోడ్లను ఆక్రమించి ఇష్టానుసారంగా కట్టడాలు నిర్మించడం పై కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సుమారు 60 అడుగుల రహదారిని ఆక్రమించి కొందరు గృహ యజమానులు బాత్రూం, మెట్లు నిర్మించడంతో రహదారి ఇరుకుగా మారిందని వారు తెలిపారు. కాలనీలో ఒక ఇంటి యజమాని నడిరోడ్డుపై బాత్రూం నిర్మించడంతో రోడ్డుపై ప్రయాణించే వారికి దుర్వాసన వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు లక్షల రూపాయల వ్యయంతో వేసిన సీసీ రోడ్డును డ్రిల్లింగ్ యంత్రంతో తవ్వి నల్ల కనెక్షన్ కోసం పూర్తిగా ధ్వంసం చేశారని ఆరోపిస్తున్నారు. ఇలాంటి చర్యలపై మున్సిపల్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో గృహ యజమానులు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని కాలనీవాసులు విమర్శిస్తున్నారు. అంతేకాకుండా గృహాల వద్ద పార్కింగ్‌కు స్థలం వదలకుండా పూర్తిగా నిర్మాణాలు చేపట్టడంతో వాహనాలను రోడ్డుపైనే నిలిపివేయాల్సి వస్తోందని, దీనివల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ స్పందించి అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.





# మహిళలు అన్ని రంగాల్లో ఆదర్శం.

- **అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్.**

**వనపర్తి,మార్చి 9 (ప్రజాక్షేత్రం):**

నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ప్రతిభ కనబరుస్తూ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నారని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా మహిళా అధికారులను ఆయన శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని పేర్కొన్నారు. మహిళలు విద్య, పరిపాలన, సామాజిక సేవ వంటి అనేక రంగాల్లో ముందంజలో నిలుస్తున్నారని తెలిపారు. మహిళల సాధికారత కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని చెప్పారు. ఆ పథకాలను సమర్థవంతంగా ప్రజలకు చేరవేయడంలో మహిళా అధికారులు ముఖ్య పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలోజిల్లాపరిషత్ సీఈఓ యాదయ్య, డీఆర్‌డీఓ ఉమాదేవి,ఆర్డీఓ సుబ్రహ్మణ్యం,ఏఓ భాను ప్రకాష్ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# చీరాల టూ టౌన్ సీఐగా బి. అశోక్ కుమార్ బాధ్యతలు స్వీకారం

**చీరాల మార్చి 09 (ప్రజాక్షేత్రం):**

చీరాల టూ టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ)గా బి. అశోక్ కుమార్ సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆయన గతంలో నెల్లూరులో సీసీఎస్ సీఐగా పనిచేస్తూ బదిలీపై చీరాలకు వచ్చారు. ఇప్పటివరకు చీరాల టూ టౌన్ సీఐగా విధులు నిర్వహించిన నాగభూషణంను వీఆర్‌కు పంపినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కొత్త సీఐ అశోక్ కుమార్‌కు ఎస్సై వెంకటేశ్వర్లు మరియు పోలీస్ సిబ్బంది స్వాగతం పలికారు. తన పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటానని, అసాంఘిక కార్యకలాపాలను అణిచివేస్తానని సీఐ అశోక్ కుమార్ తెలిపారు.




# వేటపాలెం రైల్వే స్టేషన్‌లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రజల విజ్ఞప్తి

**వేటపాలెం,మార్చి 9 (ప్రజాక్షేత్రం):**

వేటపాలెం రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం స్టేషన్ మధ్యలో కొత్త ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని వేటపాలెం మండల ప్రజలు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ప్రస్తుతం స్టేషన్‌లో ఉన్న ఫుట్ ఓవర్ బ్రిడ్జి సుమారు 150 మీటర్ల దూరంలో ఉండటంతో గత 25 సంవత్సరాలుగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ప్రత్యేకించి గర్భిణీ స్త్రీలు, బాలింతలు, వృద్ధులు, వికలాంగులు రైలు వచ్చే సమయంలో ప్లాట్‌ఫారమ్ మారడం చాలా కష్టంగా మారుతున్నట్లు పేర్కొన్నారు.బ్రిడ్జి దూరంగా ఉండటంతోసమయం లేకపోవడంతో అనేక మంది ప్రయాణికులు గత్యంతరం లేక రైల్వే పట్టాలు దాటుతున్నారని, ఇది ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై గతంలో పలుమార్లు ప్రజాప్రతినిధులు, అధికారులకు వినతిపత్రాలు ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి పురోగతి లేకపోయిందని తెలిపారు. కాబట్టి ప్రయాణికుల భద్రత మరియు సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని స్టేషన్ మధ్యలో అందరికీ అందుబాటులో ఉండే విధంగా కొత్త ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించేలా రైల్వే అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్‌ను వేటపాలెం మండల ప్రజలు, దోగుపర్తి బాలకృష్ణ,జాగపత్తుని పోతురాజు,కీర్తి పూర్ణ,చుండూరి నాగ ఆంజనేయులు,పాలెం మస్తాన్,పేరిచర్ల చంద్ర పాల్గొన్నారు.



# లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన సైబర్ క్రైమ్ ఎస్సైలు

- రెడ్ హ్యాండెడ్‌గా దొరికిన ఎల్బీనగర్ సైబర్‌క్రైమ్ ఎస్సైలు
- ఒక కేసు విషయంలో లక్ష రూపాయల లంచం డిమాండ్ చేసిన వైనం
- ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేసిన బాధితుడు

**హైదరాబాద్ మార్చి 09(ప్రజాక్షేత్రం):**

ఎల్బీనగర్ సైబర్‌క్రైమ్ పోలీస్ స్టేషన్ కు చెందిన ఇద్దరు ఎస్సైలు ఏసీబీకి అడ్డంగా దొరికిపోయారు. ఒక కేసులో నిందితుడికి 41 నోటీసులు ఇచ్చేందుకు లంచం డిమాండ్ చేసి ఏసీబీ అధికారులకు చిక్కారు. వివరాల్లోకి వెళితే... ఎల్బీనగర్ సైబర్‌క్రైమ్ విభాగంలో పనిచేస్తున్న ఎస్ఐ బాబునాయక్, ఎస్ఐ ప్రమోద్ ఒక కేసు విషయంలో నిందితుడిని ఇబ్బంది పెట్టకుండా ఉండేందుకు, నోటీసులు ఇచ్చే ప్రక్రియను పూర్తి చేసేందుకు లక్ష రూపాయలను లంచంగా డిమాండ్ చేశారు. దీనిపై బాధితుడు అవినీతి నిరోధక శాఖ అధికారులను ఆశ్రయించడంతో వారు పక్కా ప్లాన్ వేశారు. ఫిర్యాదుదారు నుంచి ఆ లక్ష రూపాయల నగదును ఎస్ఐలు తీసుకుంటుండగా, మాటు వేసిన ఏసీబీ అధికారులు వారిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం ఎల్బీనగర్ సైబర్‌క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో ఏసీబీ బృందాలు విస్తృతంగా సోదాలు నిర్వహించాయి.





## గంగోజీ పేట లో కాశపాగ ఇమ్మయ్య ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు

**చౌటకుర్ మార్చి 09(ప్రజాక్షేత్రం):**

సంగారెడ్డి జిల్లా చౌటకుర్ మండలం లోని గంగోజీ పేట్ మజీద్ లో ఇమ్మయ్య ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఉపవాస దీక్షలు ఆచరిస్తున్న మైనారిటీ సోదరుల కోసం ఇఫ్తార్ మరియు తమ్ (డిన్నర్) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాశపాగ ఇమ్మయ్య, పాల్గొని ఇఫ్తార్ విందులో మైనార్టీ నాయకులతో కలసి హాజరయ్యారు. ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్‌లో పాల్గొని ఉపవాస దీక్షలను విరమించారు. అనంతరం ఏర్పాటు చేసిన తమ్ (డిన్నర్) కార్యక్రమంలో పాల్గొని మైనారిటీ సోదరులతో ఆత్మీయంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం త్యాగం, సహనం, సేవా భావానికి ప్రతీక అని తెలిపారు. ఈ నెలలో ముస్లింలు ఉపవాస దీక్షలు పాటిస్తూ ప్రార్థనలు చేయడం ద్వారా సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని కోరుకుంటారని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా మత సామరస్యాన్ని మరింత బలోపేతం చేయవచ్చని నాయకులు అన్నారు. ప్రజల మధ్య ఐక్యత, పరస్పర గౌరవం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు. బిఆర్ఎస్ పాలనలో మైనార్టీల అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు హనీఫ్, మన్సుర్, హైమ్మద్, గౌస్, యూసుఫ్, ఫక్కీర్, మౌలానా, అబ్దుల్ రహిమాన్ తదితరులు మైనారిటీ నాయకులు, పాల్గొన్నారు.



## దావత్‌లకు సంబంధం లేని వ్యక్తులు వస్తే 3 నెలల జైలు శిక్ష, రూ.5000 జరిమానా

- పిలవని పేరంటానికి వెళ్తే జైలు శిక్ష...

**మహబూబాబాద్ మార్చి 09(ప్రజాక్షేత్రం):**

ఆహ్వానం లేకుండా ఫంక్షన్కు రావొద్దని ఓ ఫంక్షన్ హాల్ ముందు యజమాని బోర్డు పెట్టిన ఘటన మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో కనిపించింది. ఫంక్షన్ హాల్లో జరిగే ప్రోగ్రాంలకు ఆహ్వానం లేకుండా కొందరు వస్తుండడంతో హాల్లో ఫంక్షన్లు చేయక గిరాకీ తగ్గిందని సదరు యజమాని తెలిపాడు. దీన్ని నివారించేందుకే ఫంక్షన్ హాల్ ఎదుట.. ఆహ్వానం లేకుండా ఎవరైనా వస్తే 441 సెక్షన్ కింద 3నెలల జైలు శిక్ష రూ.5,000 జరిమానా విధిస్తామని బోర్డు పెట్టారు.




## నేడే చందన్ వెల్లి లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం.

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చి 09(ప్రజా-క్షేత్రం):**

రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల పరిధిలోని చందనవెల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ నవనీత స్వామి గారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం చందనవెల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహిస్తున్నట్లు సోమవారం ఒక ప్రకటనలో చందనవెల్లి సర్పంచ్ నవనీత తెలిపారు. ఈ కార్యక్రమానికి చందన్ వెల్లి గ్రామమహిళలందరూ అధిక సంఖ్యలో పాల్గొని సన్మాన కార్యక్రమానికి విజయవంతం చేయాలని సర్పంచ్ నవనీత స్వామి గ్రామ మహిళలను కోరారు. ఈ కార్యక్రమం అధిక సంఖ్యలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సర్పంచ్ నవనీత స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం 1:30 వరకు సన్మాన కార్యక్రమం జరుగుతుందని కావున చందనవెల్లి గ్రామ మహిళలందరూ అత్యధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని సంపూర్ణంగా విజయవంతం చేయాలని అన్నారు. భోజన విరామం తర్వాత ఒకరిని ఒకరిని పరిచయాలు చేసుకుని కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

## కేశపల్లి హెల్త్ సెంటర్ కు మెడికల్ కిట్ అందజేత

- రత్నమొల్ల రవీందర్ రెడ్డి

**నవాబ్ పేట మార్చి 09(ప్రజాక్షేత్రం):**

పులిమామిడి గ్రామానికి చెందిన రత్నమొల్ల రవీందర్ రెడ్డి కేశపల్లి ప్రాథమిక హెల్త్ సెంటర్ కు మెడికల్ కిట్ ఇవ్వడం జరిగింది. తాను ఏ రాజకీయ పార్టీకి సంబంధం లేకుండా స్వచ్ఛందంగా కార్యక్రమాల్లో పాల్గొంటూ నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సంక్షేమ కార్యక్రమాలను చేస్తూ ప్రజాభివందనం పొందిన నాయకుడు అని గ్రామస్తులు తెలియజేస్తారు. నవాబుపేట్ మండలంలో పలు గ్రామాల్లో కిట్స్ అందజేయడం చాలా సంతోషంగా ఉంది అయన అన్నారు. గ్రామ ప్రజలు సేవ కార్యక్రమలు చేయడంలో ముందుంటారు అని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పావని మాణిక్యం మరియు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.




## భక్తుల కోరికలను తీర్చే దయగల్ల తల్లి శ్రీ నల్ల పోచమ్మ తల్లి

- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి

**కౌడిపల్లి ప్రజాక్షేత్రం :-**

భక్తుల కోరికలను తీర్చే దయగల్ల తల్లి శ్రీ నల్ల పోచమ్మ తల్లి అని అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి అన్నారు. సోమవారం నాడు మండల పరిధిలోని తునికి లో వెలసిన శ్రీ నల్ల పోచమ్మ జాతర ఉత్సవాలకు ఎమ్మెల్యే సునీత రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆలయ ఈవో రంగారావు ఆలయ పూజారులు శివప్ప, రాజేష్, విగ్నేష్ పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈవో రంగారావు ఎమ్మెల్యే సునీత రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తునికి నల్ల పోచమ్మ అంటే కోరిన కోరికలు తీర్చే దయగల తల్లి అని ఆమె కరుణ కటాక్షాలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలన్నారు. ఆలయ కమిటీ భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించారన్నారు. అలాగే నీటి సమస్య ఉందని తన దృష్టికి వచ్చిందనీ, త్వరగా తీర్చే విధంగా చర్య తీసుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సార రామా గౌడ్, నాయకులు పోల నవీన్ కుమార్, సందీప్ కుమార్, నాయికోటి రాజు, కాంతా రావు, ఎల్లం, సాయా గౌడ్, మధు, కొండల్ రెడ్డి, బి ఆర్ ఎస్ కార్యకర్తలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.






## బీసీలకు జనాభా ప్రాతిపదికను బడ్జెట్ కేటాయించాలి

- తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసిన రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్నాటి యాదయ్య

**మహేశ్వరం, మార్చ్ 09(ప్రజాక్షేత్రం):**

బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర సంఘం పిలుపుమేరకు రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం లోని తహసీల్దార్ కార్యాలయం ముందు కూడా ధర్నా చేయడం జరిగింది. డిప్యూటీ తహసిల్దార్ నరేష్ కి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్నాటి యాదయ్య మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదయ్య మాట్లాడుతూ బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. బీసీలకు జనాభా ప్రాతిపదికను బడ్జెట్ కేటాయించాలని ఆయన కోరారు. మార్చి 20వ తేదీన తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న బడ్జెట్లో బీసీలకు 50 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నం అన్నారు. జనగణలో కుల గణనా చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం బీసీలకు కూడా అట్రాసిటీ చట్టాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వంలో కూడా బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాం బీసీలకు బ్యాంకులతో సంబంధం లేకుండా చిన్న వ్యాపారస్తులకు 10 లక్షల రూపాయలను వ్యక్తిగత రుణం కింద ఆర్థిక సహాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాం, కేంద్రంలోను, రాష్ట్రంలోను నామినేటెడ్ పోస్టులలో 50% రిజర్వేషన్లు బీసీలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని రానున్న జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాం విద్య హక్కు చట్టం ప్రకారం బీసీ, ఎస్సీ, ఎస్టి, మైనార్టీ వర్గాల పిల్లలకు ఉచిత నాణ్యమైన విద్యా ను అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పల్నాటి యాదయ్య, మండల ప్రధాన కార్యదర్శి రాపోలు రమేష్, అధ్యక్షులు బ్రహ్మచారి, దేవేందర్ గౌడ్, చాకలి కుమార్, బి. రామచంద్రయ్య, పి. యాదయ్య. టీ చంద్రయ్య, డి. పోచయ్య, కాళిదాసు, సి, హెచ్. రామస్వామి కే రాములు తదితరులు పాల్గొన్నారు.

## బొలెరో వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**షాబాద్, ఫిబ్రవరి 09(ప్రజాక్షేత్రం):**



షాబాద్ మండల కేంద్రంలోని పోతుగల్ గేటు వద్ద సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే సీతారాంపూర్ గ్రామానికి చెందిన చించేటి యాదయ్య (47), తండ్రి చంద్రయ్య రాత్రి సుమారు 7:10 గంటల సమయంలో రోడ్డు దాటుతుండగా వేగంగా వచ్చిన లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో యాదయ్య అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంతో సీతారాంపూర్ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుడు యాదయ్యకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. కుటుంబానికి ఆయనే ప్రధాన ఆదారం కావడంతో వారి పరిస్థితి దయనీయంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. అతి వేగం మరియు నిర్లక్ష్య డ్రైవింగ్ కారణంగానే ఈ ప్రమాదం జరిగి ఉండొచ్చని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదానికి కారణమైన బొలెరో డ్రైవర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు పోలీసులను కోరుతున్నారు.



## మహిళలను సన్మానించిన సీతారాంపూర్ గ్రామ సర్పంచ్ తోపుకొండ పావని చెన్నయ్య

- గ్రామ మహిళలకు శాలువాలతో ఘన సన్మానం.

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చి 09(ప్రజాక్షేత్రం):**

రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల పరిధిలోని సీతారాంపూర్ గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ పాలకవర్గం, మేరకు పాఠశాల చైర్మన్ నరసమ్మ, సీతారాంపూర్ అంగన్వాడి టీచర్ మీనమ్మ, డి ఆర్ పి నవనీత రెడ్డి, గ్రామ పాఠశాల టీచర్ పార్వతీ, విజయలక్ష్మి, సిహెచ్ రజిత,గ్రామ ఆశా వర్కర్, వార్డు సభ్యురాలు చలివల్లి విజయలక్ష్మి రెడ్డి, సొన్నాయుల కమలమ్మ, చించేటి సువర్ణ,పోతురాజు బాలకృష్ణ మలను, గ్రామ సర్పంచ్ శాలువాలతో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని గ్రామపంచాయతీ సర్పంచ్ తోపుకొండ పావని చెన్నయ్యలను సన్మానించారు. అనంతరం సర్పంచ్ తోపకుండా చిన్నయ్య లను గ్రామ మహిళలు సన్మానించారు, అనంతరం గ్రామ సర్పంచ్ పావని చెన్నయ్య మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళా శక్తి సామర్థ్యం మరియు మహిళలు సాధించిన విజయాలను సర్పంచ్ గుర్తు చేశారు అదేవిధంగా సన్మానం చేసిన సీతారాంపూర్ మహిళలు గ్రామపంచాయతీ సర్పంచ్ కి మరియు పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మల్లేష్ గౌడ్, సత్తయ్య, చించేటి రవీందర్, డాక్టర్ రాజు, మని చెట్టి, గోవుల యాదయ్య, ఆంజనేయులు, కృష్ణ ఫీల్డ్ ఆఫీసర్, నర్సింలు, మరియు గ్రామ ప్రజలు, మహిళలు యువకులు, నాయకులు, తదితరులు ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.




## ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ దాడులకు నిరసనగా సిపిఐ ఆత్మకూరు మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు

**మక్తల్ మార్చి 9 (ప్రజాక్షేత్రం)**

అమెరికా సామ్రాజ్య వాదం నశించాలని యుద్ధము వద్దు శాంతి ముద్దు అని యుద్ధం వల్ల ప్రపంచ దేశాలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటాయని ముఖ్యంగా పేదలు ధరలు పెరిగి వాళ్ళ జీవన పరిస్థితులు అస్తవ్యస్తమవుతాయని కావున యుద్ధం వల్ల ప్రపంచ ప్రజలకు ఉందని తెలిపారు అదేవిధంగా అమెరికా సామ్రాజ్యవాదులు హాస్పిటల్స్ విద్యాలయాలపై బాంబులు వేయడం వల్ల అమాయకులు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని వెంటనే యుద్ధం ఆపాలని ప్రజలంతా యుద్ధాన్ని ఖండించాలని సిపిఐ పార్టీ ఆత్మకూరు మండల కార్యదర్శి లక్ష్మీనారాయణ శెట్టి మాట్లాడారు అంతేకాక ప్రపంచ ప్రజలకు యుద్ధం వల్ల ఆర్థికంగా తన భారం పడుతుందని అంతేగాక లక్షల కోట్లు నష్టం చవిచూడాల్సి వస్తుందని దీనివల్ల ప్రజలకు నష్టం తప్ప లాభం లేదని కావున యుద్ధోన్మాద చర్యలను అందరు కూడా ముక్తకంఠంతో ఖండించాలని పలువురు మాట్లాడుతూ ప్రసంగించారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు శ్రీ నరసింహ శెట్టి శ్రీహరి మోష లింగన్న బాలకృష్ణ కాజా పీర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు చూస్తే ప్రమాదకరం ప్రయాణించేది ఎలా..?

- వాగు ఆగిన పనులు పూర్తి చేయరా....
- ప్రమాదకరంగా మారిన రోడ్డు పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు
- నెలలు గడుస్తున్న చెరువు అలుగు పనులు పూర్తి చేయరా...
- ఆర్ అండ్ బి అధికారుల ఇది కనిపించడం లేదా
- అధికారులకు తెలిసి కూడా తెలియనట్టు నటిస్తున్నారా...
- వాహనదారులకు ప్రమాదం జరిగితే కానీ పట్టించుకోరా...
- కూత వేటు దూరంలో కలెక్టర్ కార్యాలయం అయినా పట్టించుకోని అధికారులు

**మహేశ్వరం, మార్చి 09(ప్రజాక్షేత్రం):**






రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ జిహెచ్ఎంసి రావిరాల గ్రామంలో రావిరాల పెద్ద చెరువు వర్షాకాల సమయంలో చెరువు నిండిపోయి భారీగా వరద నీరు వస్తున్న క్రమంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చెరువు నుండి వచ్చే అలుగు నీరు తొందరగా వెళ్ళి పోవడానికి అప్పటి అధికారులు నాల తవ్వి వదిలేశారు. వర్షాలు తగ్గి వాటరు పూర్తిగా ఆగిపోయి నెలలు గడుస్తున్న వాగు ఆగిన పనులు పూర్తి చేయడం లేదని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నెలలు గడుస్తున్న ప్రమాదకరంగా ఉన్న అధికారులకు కనిపించడం లేదా అనే స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కలెక్టర్ కార్యాలయానికి కూత వేటు దూరంలో ఉన్న నిత్యం కలెక్టర్ కార్యాలయానికి వెళ్లే అధికారులు ఇదే దారిలో పోతూ ఉంటారు మరి ఎందుకు అధికారుల నిర్లక్ష్యం అర్థం కావడం లేదని గ్రామ ప్రజలు అంటున్నారు. ప్రమాదం జరిగితే కానీ పట్టించుకోరా అని స్థానిక గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పలు పత్రికలలో పలు వరుస కథనాలు వచ్చిన అధికారులు చీమకుట్టినట్టు కూడా లేదు అక్కడ ప్రమాదం జరిగితే కానీ అప్పటి వరకు అధికారులు పట్టించుకోరా.. అధికారులకు తెలిసి కూడా తెలియనట్టు నటిస్తున్నారా... ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం వ్యవసాయ శాఖ అధికారులు వీటి పారుదల శాఖ అధికారులు సమస్య పట్ల జోక్యం చేసుకొని తక్షణమే పరిష్కారం చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. నెలలు గడుస్తున్న ప్రమాదకరంగా ఉన్న సమస్యని అధికారులు ఎందుకు గుర్తించడం లేదని గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ సమస్యను గుర్తించడం లేదా లేక అధికారులు నిద్రపోతున్నారా... ఈ సమస్య పరిష్కారం కోసం కలెక్టర్ డిప్యూటీ కలెక్టర్ జోక్యం చేసుకోని పరిష్కారం చేయాలని గ్రామ ప్రజలు అధికారులను కోరుతున్నారు. ఈ సమస్య కోసం స్థానిక కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేఎల్ఆర్ జోక్యం చేసుకోవాలని రావిరాల గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## పీజీఆర్ఎస్ కార్యక్రమంలో 296 అర్జీలు స్వీకరించిన బాపట్ల జిల్లా కలెక్టర్

**చీరాల,మార్చి 9 (ప్రజాక్షేత్రం):**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం సోమవారం చీరాల మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్‌కు వివరించి 296 అర్జీలు స్వీకరించగా వాటిని అధికారులు గడువులోగా పరిష్కరించాలని,కలెక్టర్ ప్రజల సమస్యలను శ్రద్ధగా విని సంబంధిత అధికారులకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య, జాయింట్ కలెక్టర్ భావన పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌లతో పాటు జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, డిప్యూటీ కలెక్టర్ లవన్న కూడా అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు, జిల్లా మున్సిపల్ కమిషనర్‌తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.




## జర్నలిస్టుపై దాడి చేసినవారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

- జర్నలిస్టుపై దాడి చేసిన ముగ్గురు వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు

**చేవెళ్ల మార్చి 09(ప్రజాక్షేత్రం):**




మైనింగ్ అక్రమాలను ప్రశ్నించిన జర్నలిస్టుపై దాడి చేసిన ముగ్గురు నిందితులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదయ్యింది. గత నెల 25న చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలంలోని మిద్దంగూడెం రెవెన్యూ పరిధిలోని 1589 ప్రభుత్వ భూమిలో మిద్దెంగూడెం గ్రామమాజీ సర్పంచ్ భర్త సుదర్శన్ అక్రమ మైనింగ్ పాల్పడుతున్నాడు. నేటిధాత్రి రిపోర్టర్ మరో రిపోర్టర్ కలిసి అక్రమాలను చిత్రీకరించి తిరిగి వస్తుండగా సుదర్శన్ ఆయన అనుచరులు షాబాద్ మండల ఆంధ్రప్రభ రిపోర్టర్ పొని మోనీ రమేష్, మోంటెస్సారీ స్కూల్ ఇంచార్జ్ కావలి మహేష్ కుమారులు ఆస్పల్లిగూడా గేటు వద్ద ఆపి దళిత జర్నలిస్టు శేఖర్ పై తీవ్ర పదజాలంతో దూషించి దాడిచేశారు. మాదిగ సామాజికవర్గానికి చెందిన శేఖర్ పై దాడిచేసిన ముగ్గురు వ్యక్తులపై షాబాద్ సీఐ కాంత రెడ్డి, చేవెళ్ల ఏసీపీ కిషన్ గౌడ్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై దర్యాప్తు చేసి నిందితులను రిమాండ్ కు పంపిస్తామని తెలిపారు.





## సువిద వికాస్ ట్రస్ట్ అష్ణగూర్తి వారి ఆర్థిక సహకారం తో వాలీబాల్ టార్నీ

- టేకులగూడెం అద్భుతంగా నిర్వహించిన భీష్మ శంకర యూత్

**వాజేడు మార్చి 09(ప్రజాక్షేత్రం):**

వాజేడుమండలం టేకులగూడెం గ్రామం లో సువిద వికాస్ ట్రస్ట్ అష్ణగూర్తి వారి ఆర్థిక సహకారంతో భీష్మ శంకర యూత్ ఆధ్వర్యంలో టోర్నమెంట్ 6,7,8 తారీకులో నిర్వహించడం జరిగింది. ఈ టోర్నమెంట్ కీ వివిధ మండలాల నుండి 50 టీం లు పాల్గొన్నారు. అందులో ముళ్లకట్ట టీం మొదటి బహుమతి 20,016/ మేడల్స్, మరియు కప్ అందుకున్నారు, రెండవ బహుమతి ఏటూరునాగారం టీం 10,016 / మేడల్స్, మరియు కప్ అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సువిద ట్రస్ట్ ఆపగుర్తి ఫౌండర్ మన్మధరావు మాట్లాడుతూ నేను ఈ గ్రామం లో టీచర్ గా పని చేసానని నా ఓల్డ్ స్టూడెట్స్ ఉన్నారని అయన అన్నారు. నా గుర్తుగా ఏదైనా చేసి అక్కడ గేమ్స్ ఏర్పాటు చేయాలనీ నిర్ణయించుకొని ఈ విదంగా వాలీబాల్ టార్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే క్రీడాకారులను ఉద్దేశించి ప్రతి క్రీడా కారులు గమనించాలి అని మ్యాచ్ గెలిసిన ఒడిన సహజంగానే ఉంటుంది పంతలకు పోయి గొడవలు పడవద్దని అన్నారు. ఈ మూడు రోజులు క్రీడా కారులు వారి యొక్క అటను ప్రధర్శించారు. చాలా చక్కగా ఆడారని అలాగే గ్రామంలోని యూత్ మరియు మేనేజ్ మెంట్ వారు అందరూ సహకరించారనీ వారందరికీ కృతజ్ఞతలు తెలియజేసారు. గేమ్స్ అడించడానికి పి.ఈ.టి.లు ఉయిక నవీన్, పూనెం నవీన్,వాసం సునీల్, పూనెం లావణ్య న్య, ఎంతో క్రమంగా ఆటలు ఆడించారాని అభిందించారు. ఈ కార్యక్రమంలో మన్మధరావు సార్, సర్పంచ్ చిడెం బాలకృష్ణ, మాజీ సర్పంచ్ ఆనందరావు,గ్రామ పెద్దలు కుర్సం దక్షణమూర్తి, టోర్నమెంట్ మేనేజ్ మెంట్ వాసం పవన్, కుర్సం దామోదర్,వాసం దిలీప్, పూనెం సందీప్, కుర్సం శ్రీకాంత్, వాసం శ్రీకాంత్ 2 రోజులు భోజనాలు తయారు చేసిన టీం కుర్సం సత్యం, జేజ్జరీ, రాము, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు సృజనాత్మక పోటీలు నిర్వహించిన వేటపాలెం జిల్లా పరిషత్ హై స్కూల్

**వేటపాలెం మార్చి 9 (ప్రజాక్షేత్రం):**

విజ్ఞాన శాస్త్ర వారోత్సవాల (సైన్స్ వీక్ సెలబ్రేషన్స్) సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో మండల స్థాయిలో వివిధ సృజనాత్మక పోటీలు నిర్వహించినట్లు ఎంఈఓ కౌతారపు శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల స్థాయిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు సైన్స్ కు సంబంధించి పోస్టర్ ప్రజెంటేషన్, సెమినార్, ఫ్యాన్సీ డ్రెస్, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఎంఈఓ కె. శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు యదార్థాలను తెలుసుకోవడం, గుర్తుంచుకోవడంనకు మాత్రమే పరిమితం కాకుండా, తెలిసి కొన్న విషయాల గురించి ప్రశ్నించడం, తర్కం చేయడం, అన్వేషించడం చేయాలి. నిరూపణలు, నూతన ఆవిష్కరణలు చేసి శాస్త్రవేత్తలుగా ఎదగాలన్నారు. పోస్టర్ ప్రదర్శనలో దేశాయిపేట విద్యార్థిని జె. మేరీ, బాలికోనత పాఠశాల విద్యార్థిని వై. లాస్య ప్రియ, నిత్యజీవితంలో సైన్స్ అనే అంశంపై సెమినార్ నిర్వహించగా దేశాయిపేట విద్యార్థిని పి. బిందుప్రియ గాయత్రి, పందిళ్ళపల్లి విద్యార్థి పి. షణ్ముఖేశ్వర్, ఫాన్సీ డ్రెస్ పోటీలలో బాలికోనత పాఠశాల విద్యార్థిని జి. నవ్య జ్యోతి, కొనిజేటి చేనేత పురి విద్యార్థిని మౌనిక వరుసగా ప్రథమ, ద్వితీయ స్థానాలను గెలుచుకున్నారు. క్విజ్ పోటీలలో పందిళ్ళపల్లి హైస్కూల్ విద్యార్థులు ఇ. లాస్యశ్రీ, కె. కోమలి, పి. మోనిస్ ప్రథమ స్థానం గెలుచుకున్నారు. వివిధ పోటీలలో గెలిచిన వారికి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ఉమ్మిటి. వేణుగోపాలరావు,కె. సరళాదేవి,ఎన్.రాంబాబు,ఎం. గురుమణి పాల్గొన్నారు.



## పామెనలో సంస్కృతి ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఉత్సాహంగా క్రీడా పోటీలు

**చేవెళ్ల మార్చి 09(ప్రజాక్షేత్రం):**

న్యూ ఈడెన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పామెనలో ఉన్న సంస్కృతి ఇంటర్నేషనల్ స్కూల్‌లో క్రీడా పోటీలు రెండో రోజు కూడా ఉత్సాహంగా కొనసాగాయి. ఈ పోటీలను ప్రముఖ నటుడు, యాంకర్ పామెన రవి అలియాస్ బిత్తిరి సత్తి, పామెన కౌన్సిలర్ గోపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి క్రీడలు ఎంతో కీలకమని పేర్కొన్నారు. క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వం పెంపొందించడంతో పాటు క్రమశిక్షణ, జట్టు భావన, నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చెందేందుకు దోహదపడతాయని తెలిపారు. చదువుతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించగలరని అన్నారు. పోటీలలో వివిధ క్రీడా విభాగాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్స్ రెహానా, సుకన్య, కరస్పాండెంట్ శశిపాల్ రెడ్డి, డైరెక్టర్లు గాలయ్య, సుజాత, రఘునాథ్ రెడ్డి, నరసింహ గౌడ్, మహేందర్ రెడ్డి, నిరంజన్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## ఆమనగల్ డిగ్రీ కళాశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99లో భాగంగా 3వ రోజు క్లీనింగ్

- కళాశాల ప్రిన్సిపాల్ ప్రధాన చార్యులు ప్రొఫెసర్ శ్రీపాద శార్వాణి

**ఆమనగల్ మార్చి 09(ప్రజాక్షేత్రం):**

అమన్ గల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల్లో భాగంగా 3 వ రోజు కళాశాల ప్రధానాచార్యులు ప్రొఫెసర్ శ్రీపాద శర్వాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా 3వ రోజు కాలేజీ ఆవరణలో పరిసరాల పరిశుభ్రత, నీటి ట్యాంకులు, టాయిలెట్స్, త్రాగునీటి పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. విద్యార్థులు ప్రతి ఒక్కరు కార్యక్రమంలో భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సోమవారం జరిగిన కార్యక్రమంలో అధ్యాపకులైన రాజకుమార్, గోపాల్, శ్రీవాణి నవనీత, రాజు, హరీష్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R Publications, A-20,Vambay Colony, Upparpally, Ranga Reddy (Dist), Hyderabad, Telangana 500048. Published at H.NO. 2-50 Shankar pally, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor: KPRAVEEN KUMAR. Phone number 9177920459, email id: prajakshetram1@gmail.com, https://prajakshetram.in, PRGI NO. TGTEL/26/A2094